నిఖార్సయిన వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి®

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చెయ్యండి

మంగళవారం 02-07-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 77 రూ॥ 6.00

కేసీఆర్ బాటలో.. బాబు నడవకు!

ఎక్స్‌క్లూసివ్
నేటిధాత్రి
exclusive
ఉద్యమకారులు ,పార్టీ కార్యకర్తలు

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చెయ్యండి

▸▸కష్టపడిన వారికే అవకాశాలు ఇవ్వండి!

▸▸ఐదేళ్ళు అరిగోస పడిన వారిని ఎంపిక చేయండి.

▸▸అధికారంలో వున్నప్పుడు అందరూ చేరుతారు.

▸▸అధికారం పోగానే స్వార్ధపరులు జారిపోతారు!

- అలాంటి వారిని అక్కున చేర్చుకోవద్దు.
- **అందలమెక్కించొద్దు.**
- చెరువు నిండగానే కప్పలు వస్తాయి. ఎండిపోతే వెళ్లిపోతాయి.
- అసలైన నాయకులు ఎల్లకాలం పార్టీతోనే ఉంటారు.
- కష్టకాలంలో పార్టీకి అండగా నిలుస్తారు.
- అవకాశవాదులు అప్పటికప్పుడు పుట్టుకొస్తారు.
- లేని పోని గొప్పలు చెప్పి పబ్బం గడుపుకుంటారు.
- పార్టీ కోసం సర్వం కోల్పోయిన వారున్నారు.
- వారికి సరైన అవకాశాలు ఇస్తే పార్టీకి కంచుకోటలా నిలబడతారు.
- పదవుల పంపకాలలో వారికే ప్రాధాన్యతనివ్వండి.
- పార్టీ అవసరాలంటూ పనికి రాని వారిని అందలమెక్కించకండి.

హైదరాబాద్, నేటిధాత్రి :

తెలుగుదేశం పార్టీ అభిమానులు ఎక్కడున్నా ఒక్కటే. తెలుగు ప్రజల ఆశాకిరణం తెలుగుదేశం పార్టీ. ఇప్పుడు ఏపిలో మళ్లీ అదికారంలోకి వచ్చింది. దాంతో ఆ పార్టీ శ్రేణులు పార్టీ అధినేతకు కొన్ని సూచనలు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కేసిఆర్‌లా మారకూడదని కోరుకుంటున్నారు. ఎందుకంటే తెలంగాణ ఉద్యమ సమయంలో కేసిఆర్ కోసం, బిఆర్ఎస్ కోసం కొన్ని లక్షల మంది కార్యకర్తలు పనిచేశారు. కొన్ని వేల మంది నాయకులు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. పార్టీకి అండగా నిలిచారు. 2014 ఎన్నికల్లో కేసిఆర్ గెలుపుకు విశేష కృషిచేశారు. కాని ఏం లాభం. పార్టీ కోసం పనిచేసిన ఎంతో మంది నాయకులను పక్కన పెట్టి కేసిఆర్ ఇప్పుడు తన పతనం తానే చూస్తున్నాడు. తన ఓటమికి తన స్వయంకృతాపరధామే కారణం చేసుకున్నాడు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారిని వదిలేశాడు. వారిని పట్టించకోవడం మానేశాడు. కొత్తగా పార్టీలోకి వచ్చినవారికి అవకాశాలు కల్పించాడు. వారిని అందలమెక్కించాడు. పార్టీ కోసం పద్నాలుగేళ్లు పని చేసిన వారిని పక్కన పెట్టాడు. దాంతో ఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నాడు. పదేళ్ల కాలంలో కూడా పదవులు దక్కని ఎంతో మంది బిఆర్ఎస్ నేతలు వలవల ఏడుస్తున్నారు. కేసిఆర్ కోసం సర్వం కోల్పోయామని మధనడపడుతున్నారు. ఆస్దులమ్మి పార్టీకి సేవ చేస్తే తమకు మిగిలేందేమిటని కేసిఆర్‌ను తూర్పారపడుడుతున్నారు. అధికారంలో వున్నంత కాలం ముందు ముందు అవకాశాలు వస్తాయంటూ కాలయాపన చేశాడు. నాయకులను మభ్యపెడుతూ వచ్చాడు. దాంతో నాయకులు కూడా గత ఎన్నికల్లో పనిచేయలేదు. వదిలేశారు. అందువల్ల ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి పార్టీ శ్రేణులు ఎంతో కష్టపడితే గాని ఇంతటి మెజార్టీ వచ్చింది. అందుకే పార్టీ కోసం ఆనాటి నంచి నేటి వరకు పార్టీని పట్టుకొని, గతంలో పదవులు రాని వారిని గుర్తించి పదవులు ఇవ్వండి. గతంలో పదవులు అనేక సార్లు అనుభవించినా వారిని సంతృప్తిపర్చేందుకో, లేక పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి పదవులు పంపకాలు చేయకండి. పార్టీతో ఇప్పటి వరకు లబ్దిపొందని ఎంతో మంది నాయకులు వున్నారు. తెలుగుదేశం పార్టీ అదికారంలోకి వచ్చిన ప్రతిసారి పదవుల కోసం ఎదురుచూసి, చూసి, మళ్లీ మళ్లీ పార్టీ కోసం పనిచేస్తూనే వున్నవాళ్లున్నారు. వారికి ఈసారి ఎలాగైన పదవులు అందించాల్సిన అవసరం వుంది. ఇక గతమంతా ఒక ఎత్తు. గత ఐదేళ్లు ఒక ఎత్తు. గడచిన ఐదేళ్ల కాలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనుభవించినంత వేదన ఎప్పుడూ అనుభవించలేదు. అన్ని నిర్భంధాలను ఎప్పుడూ ఎదుర్కొలేదు. ఒక్కొ నాయకుడు అన్నన్ని కేసుల్లో లేరు. ఎంతో మంది నాయకులు జ్కెలు జీవితం అనుభవించారు. కేసులకు తిరుగుతున్నారు. ఆస్థులు అమ్ముకున్నారు. పార్టీ కోసం పనిచేశారు.

పార్టీ అధికారంలో లేనప్పుడు చంద్రబాబు వైపు చూడని వాళ్ల కూడా ఇప్పుడు చేరేందుకు ముందుకొస్తారు. చంద్రబాబును ఆకాశానికెత్తేస్తుంటారు. అందులో ఆర్ధిక సంపనులు చాల మంది వుంటారు. ఇప్పుడు మాయ మాటలు చెప్పి చంద్రబాబును కూడా సంతృప్తి చెందేలా చూస్తుంటారు. కాని పార్టీ అధికారంలో లేనప్పుడు ఆస్దులు కోల్పోయిన నేతలను కాదని, ఇప్పుడు తెల్ల బట్టలు వేసుకొని వచ్చేవారకి ఎట్టి పరిస్థితుల్లో ప్రాదాన్యతనివ్వకూడదు. అసలు అలాంటి వారిని అక్కున చేర్చుకోవద్దు. అలాంటి వారికి అవకాశాలు కల్పించొద్దు. వారిని అసలు దరి చేరనివ్వొద్దు. ఎందుకంటే అలా వచ్చిన వారు అవకాశవాదులు. పార్టీ బలోపేతానికి ఇప్పుడు వాళ్ల చేసేదేమీ వుండదు. పార్టీ జెండా మోయలని వారు, పార్టీ కోసం జిందాబాద్‌లు కొట్టని వారు, వాళ్లకు జేజేలు కొట్టించుకునేందుకు చేరుతారు. పార్టీలో నాయకులుగా చెలామణి కావాలని చూస్తారు. అలాంటి నాయకులు ఎలాంటి స్వార్ధం లేకుండా పార్టీలో చేరరు. తమ ఆర్ధిక బలాలు పెంచుకోవడం కోసమో, చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకోవడం కోసమో వస్తారు. అంతే కాని పార్టీ మీద ప్రేమతో రారు. పార్టీ కోసం పనిచేసేందుకు మాత్రం కాదు. పార్టీ కోసం పనిచేసేవాళ్లంతా అధికారంలో వున్నప్పుడు సేవ చేస్తారు. పార్టీ అధికారంలోకి వస్తే చాలు అని అనుకుంటారు. కాకపోతే పార్టీ నుంచి పదవులు ఆశించడం తప్పు కాదు. రాజకీయాలు చేస్తూ, పదవులు లేకుండా వుండడం బావ్యం కూడా కాదు. అందుకే పార్టీకోసం పని చేసిన వారిని గుర్తించండి. పదవుల పందేరానికి అంత తొందరేమీ లేదు. కొంత ఆలస్యమైనా సరే..అసల్కెన నాయకులకు పదవులు ఇవ్వండి. పార్టీ కోసం ప్రాణం పెట్టిన వారిని గుర్తించి, పదవులు అందించండి. కాని వారిని అందలమెక్కించొద్దు. చెరువు నిండగానే కప్పలు చేరినట్లు నాయకులు వస్తారు. అయినంత మాత్రాన వాళ్ల పార్టీ కోసం పనిచేస్తారని చెప్పలేం. పార్టీని పట్టుకొని వేళాడతారని అనుకోలేం. పార్టీ అదికారంలో వుంటేనే వుంటారు. లేకుంటే వెళ్లిపోతారు. మళ్లీ తమ దారి తాము చేసుకుంటారు. అలాంటి వారితో పార్టీకి ఎప్పటికైనా ప్రమాదమే. పార్టీ కోసం అహర్నిషలు పనిచేసేవారికి అవకాశాలిస్తే మరో నలభ్కె ఏళ్లు పార్టీకి కంచుకోటగా పనిచేస్తారు. అందుకే పదవుల్లో అలాంటి నాయకులు ఎంతో మంది వున్నారు. వారికి మాత్రమే ప్రాదాన్యతన్వివండి. కేసిఆర్ పదేళ్లకాలంలో ఎంతో మంది తెలంగాణ వాదులను పక్కన పెట్టి తప్పు చేశారు. ఓడిపోయి ఇప్పుడు తెల్లమొహం వేసుకున్నాడు. అధికారంలో వున్నప్పుడే నిజానికి క్యాడర్‌ను కాపాడుకోవాలి. కడుపులో పెట్టుకొని చూసుకోవాలి. వాళ్లే పార్టీకి బలమైన పునాదులు. రేపటి రోజు లోకేష్ నాయకత్వానికి అండగా నిలిచే యోధులు. తెలుగుదేశం పార్టీలో ఎంతో మంది కొన్ని దశబ్దాలుగా పార్టీకి ఎనలేని సేవలు చేస్తున్నావారున్నారు. ఐదేళ్ల కాలం పాటు ఎన్నొ ఒడిదొడుకులు ఎదుర్కొన్నవాళ్లు అనేకం వున్నారు. పార్టీకోసం శక్తి వంచన లేకుండా కాపాడడంలో కృషి చేస్తూనేవున్నారు.. వైసీపి ఐదేళ్ల పాలనలో ఎన్ని నిర్బంధాలన్కెనా లెక్క చేయని నాయకులున్నారు. వాళ్లు ఎవరికీ భయపడిరది లేదు. వారిపై జగన్ ప్రభుత్వం ఎన్ని కేసలు నమోదు చేసినా బెదిరిపోలేదు. ఏ ఒక్కరూ అదిరిపోలేదు. అడుగడుగునా వైసిపి నేతలు చేసిన బెదిరింపులకు ఎంతో మంది తెలుగుదేశం శ్రేణులు భయపడలేదు.

నిత్యం వైసిపి నేతలు అదిరించినా ఎంతో మంది తెలుగుదేశం సైనికులు వైసిపికి వ్యతిరేకంగా పోరాటం చేశారే గాని పారిపోలేదు. వైసిసిని ధ్కెర్యంగా ఎదిరించారు. వైసిసికి వ్యతిరేకంగా ఉద్యమాలు సాగించారు. తెలుగుదేశం పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. జగన్ ప్రభుత్వం సృష్టించిన అడ్డంకులన్నీ చేధించుకుంటూ ఏపి మొత్తం పార్టీ బలోపేతం కోసం అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. తెలుగుదేశం శ్రేణులపై ఎన్ని కేసులు నమోద్కెనా సరే వైసిపి మీద పోరాటం ఆపలేదు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులను కూడా మొక్కవోని ధ్కెర్యంతో ఎదుర్కొన్న నాయకులు వేలల్లో వున్నారు. చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని, పార్టీ కోసం నిలబడిన అనేక మంది నాయకులు తమ జీవితాలలో సర్వం త్యాగం చేసిన వారున్నారు. మళ్లీ పార్టీ అదికారంలోకి రావాలిని తెలుగుదేశం శ్రేణులందరూ ఎంతో కృషి చేశారు. తెలుగుదేశం జెండా తెలుగునాట ఎరగరాలని తాపత్రయపడ్డారు. చంద్రబాబు కోసం పని చేశారు. మళ్లీ చంద్రబాబు పాలన కావాలని ప్రజలను చ్కెతన్యం చేశారు. పార్టీని బలోపేతం చేశారు. చంద్రన్న స్వర్ణయుగ పాలన సాగాలని, నవ్యాంధ్ర రూపు దిద్దుకోవాలని కోరుకున్నారు. ఏపి రాజకీయాలలో అడుగడుగునా ఎదురౌతున్న అవాంతరాల దాటుకుంటూ వెళ్లారు. అనేక అవమానాలు, వేధింపులు భరించారు. ఇబ్బందులు తట్టుకున్నారు. అయినా తెలుగుదేశం శ్రేణులు ఎక్కడా వెనకుడుగు వేయలేదు. భయపడలేదు. ఐదేళ్లపాటు అను నిత్యం ఐదేళ్లపాటు అనునిత్యం ఏదో ఒక రూపంలో పోరాటం చేశారు. పైగా కరోనా లాంటి సమయాల్లో తెలుగుదేశం శ్రేణులు అనేక మంది ఎనేక సహాయ సహకారాలలో పాలుపంచుకున్నారు. ప్రజలకు ధ్కెర్యంచెప్పారు. వారి అసరాలు తీర్చారు. తమకు వున్నదాంట్లో ఎంతో మందికి సేవ చేశారు. ఐదేళ్లపాటు అష్టకష్టాలు ఎదురైనా ఓర్చుకున్నారు . గుండె నిబ్బరంతో తెలుగుదేశం జెండా రెపరెపలాడిరచడంలో ముందున్నారు..

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి®
TELUGU DAILY
నిష్పక్షపాత వార్తల నిజరూపం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 02-07-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 77 రూ॥ 6.00

ఎక్స్‌క్లూసివ్
నేటిధాత్రి
exclusive
తిరుపతి
तिरुपति
TIRUPATI

తుడా చైర్మన్ ఇస్తే తిరుపతిని తీర్చిదిద్దుతా

“అనిమిని రవి నాయుడు”

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

తిరుపతిని గొప్పగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్మమంటున్న యువ నాయకుడు

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర తెలుగు యువత కార్యక్రమాల కో-ఆర్డినేటర్ “అనిమిని రవినాయకుడు” “నేటిధాత్రి ఎడిటర్” కట్టా రాఘవేంద్రరావుతో పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే....

- ఏపిలోనే తిరుపతి నెంబర్ వన్ చేస్తా.
- తిరుపతి పట్టణం సుందరీకరిస్తా.
- అంతర్జాతీయ నగరం సరసన నిలబెడతా!
- తెలుగు దేశం పార్టీ అంటే నాకు ప్రాణం.
- సీఎం. చంద్రబాబు నాయుడు రాజకీయ దైవం.
- మంత్రి లోకేష్ నాయకత్వం ఇష్టం.
- పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తా.
- లోకేష్ పాదయాత్రకు సమన్వయ కర్తగా పని చేశా.
- 150 మంది వాలంటీర్లతో పాదయాత్రను సమన్వయం చేశా.
- వైసిపి నిర్భంధాలను ఎదుర్కొన్నాను.
- 18 నెలల పాటు లోకేష్ పాదయాత్రలో కొనసాగా.
- 57 కేసులు నమోదు చేశారు.
- అడుగడుగునా అడ్డుకున్నారు.
- వైసిపి నేతలు భయపెట్టారు. బెదిరించారు.
- ఆర్థిక మూలాలు దెబ్బ తీశారు.
- అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారు.
- ఎన్ని రకాలుగా వేధించాలో అన్నీ చేశారు.
- నేను అదరలేదు...బెదరలేదు.
- తెలుగుదేశం జెండా వీడలేదు.
- ఎక్కడికీ పారిపోలేదు.
- తెగించి నిలబడ్డాను.
- పార్టీ కోసం ప్రాణాలు పణంగా పెట్టాను.

8 లో

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి ®
నిష్పక్షమైన వార్తల నిజరూపం
TELUGU DAILY

Scan QR to hear and read this news in our Netidhatri

Tuesday 02-7-2024 Pages : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 70 Rs 6.00

ఎక్స్‌క్లూజివ్
నేటిధాత్రి
exclusive
తిరుపతి
तिरुपति
TIRUPATI

If Party Gives Chance As TUDA Chairman

I will Develop Tirupathi

Animini Ravi Naidu

‘Telugu yuvata’ State Secretary and co-ordinator of Telugu Yuvatha activities Animini Ravinaidu had a chit chat with ‘Editor Neti Dhatri’ Katta Raghavendra Rao and shared his opinions on the prevailing issues of the state.

- I will make Tirupati as number one in Andhra Pradesh
- I will beautify the City
- I will make as like top cities in the world
- I like Telugudesam party
- Chandrababu is like god for me
- I like the leadership of Lokesh
- I will work for the party all time
- I have worked as coordinator for Lokesh Padayatra
- I have coordinated it with 150 party workers
- I remained in Lokesh Padayatra for 18 months
- I have faced the violent acts of YSRCP
- ‘Total 57 cases filed against me’
- They have prevented me from each step putting forward
- YSRCP leaders threatened me
- They have destroyed my financial sources
- They have inflicted lot of troubles on me
- I didn’t care the threatens from such leaders
- I never leave the Telugudesam flag
- I stood strong against all atrocities
- I kept my life in stake for the sake of party

HYDERABAD,NETIDHATHRI:

‘Telugudesam is lifeline for me. Chandrababu Naidu is my political guru. I like the leadership of Lokesh. I like him very much. To serve the party and the leaders is the main aim of my life”, said Ravi Naidu while conversing with Katta Raghavendra Rao. Since five years I faced lot of up and down and I tried my level best to protect the party when it was facing troubles. All of my efforts during adverse period received appreciations from Chandrababu Naidu and Lokesh. In these circumstances if party high command gives me a chance as Chairman of Urban Development Authority, I will work end ever for the development of Tirupathi. I like Tirupathi very much. My main aim is

4

If Party Gives Chance As TUDA Chairman

I will Develop Tirupathi

Animini Ravi Naidu

‘Telugu yuvata’ State Secretary and co-ordinator of Telugu Yuvatha activities Animini Ravinaidu had a chit chat with ‘Editor Neti Dhatri’ Katta Raghavendra Rao and shared his opinions on the prevailing issues of the state.

- I will make Tirupati as number one in Andhra Pradesh
- I will beautify the City
- I will make as like top cities in the world
- I like Telugudesam party
- Chandrababu is like god for me
- I like the leadership of Lokesh
- I will work for the party all time
- I have worked as coordinator for Lokesh Padayatra
- I have coordinated it with 150 party workers
- I remained in Lokesh Padayatra for 18 months
- I have faced the violent acts of YSRCP
- ‘Total 57 cases filed against me’
- They have prevented me from each step putting forward
- YSRCP leaders threatened me
- They have destroyed my financial sources
- They have inflicted lot of troubles on me
- I didn’t care the threatens from such leaders
- I never leave the Telugudesam flag
- I stood strong against all atrocities
- I kept my life in stake for the sake of party

HYDERABAD,NETIDHATHRI:

‘Telugudesam is lifeline for me. Chandrababu Naidu is my political guru. I like the leadership of Lokesh. I like him very much. To serve the party and the leaders is the main aim of my life”, said Ravi Naidu while conversing with Katta Raghavendra Rao. Since five years I faced lot of up and down and I tried my level best to protect the party when it was facing troubles. All of my efforts during adverse period received appreciations from Chandrababu Naidu and Lokesh. In these circumstances if party high command gives me a chance as Chairman of Urban Development Authority, I will work end ever for the development of Tirupathi. I like Tirupathi very much. My main aim is to keep Tirupati one among top reputed cities in the world. At the same time I will make it number one city in Andhra Pardesh. I have that confidence that I can keep the city in forefront in all aspects. Since past five years I never cared anybody. I didn’t put back my foot with the fear of atrocities of YSRCP and dared to resist them and stood against such activities. I never felt fear about the threatening from YSRCP leaders. I continue to resist the anti activities of YSRCP leaders and remain in fighting with them. I lead the youth movements and took part in the activities for that call given by Telugudesam party. In those days I use to move forward by dismantling all those obstructions created by YSRCP and relentlessly tried my level best to make strengthen the party. Then YSRCP government kept number of cases against me those which I never cared. Now our party came into power in the state. In this juncture I would like to be appointed as Chairman of Tirupati Urban Development Authority. He also expressed confidence that Chandra babu and Lokesh will definitely consider his name for this post in recognition of my services to the party, he detailed to ‘Netidhatri’.

I tried my best to make the party to stand

I worked hard to make strengthen the party. My strong wish is that Chandrababu Naidu shall once again become the Chief Minister of Andhrapradesh. I wanted the golden rule of Chandrababu once again to come to AP. I like the leadership qualities of Lokesh. I moved forward by overcoming all the obstructions created by the ruling party leaders. I experienced lot of humiliations from them and bounced back to regain my position. In these five years I used to continue so many programmes organised by the party in the state. I these five years I kept remain myself in activities of the party in continuous manner. I worked hard to make Lokesh Padayatra to become success. I remain continue to raise the party flag to flutter sustaining the atrocities caused by the opposition. I among one who believed that party will again come to power. I loved party more than my family. I tried my level best to fill confidence among the party cadre on the future of our party. I created confidence among them that future Chief Minister will Chandrababu. For three years I worked hard for the sake of party. Nearly eighteen months I worked for the sake of development of Telugudesam. My political career started from student level and now I became Telugu Yuvata state Secretary. I worked as voluntary coordinator for ‘Yuvagalam Padayatra’ and received appreciations from him. I along with 120 other party workers worked hard to make success Lokesh Padayatra.

YSRCP Government imposed cases

Within the period of five years YSRCP government imposed 57 cases against me. In Alipiri police station 11 cases filed, 9 cases in Tirupati West police station, 4 cases in Tirupati East police station, Six in Tiruchanuru, four in Chandragiri, two each in Chittoor, Gudur and Tullur, seven in the region of Tirupathi SV University region, one each in Vijayawada Satyanarayanapuram police Station, Peddakakani, Srikakulam, Renigunta, Punganur, Venkatagiri, Naidupet police stations, two cases each at Srikalahasthi town, Renigunta are filed against me. The details of cases filed against during Nara Lokesh Padayatra are three cases in three police stations of Tirupathi, SC/ST atrocity case at Nuziveed, Attempt to murder cases each one at Unguturu and two such cases filed at Bhimavaram. Like that filing cases against me YSRCP wanted to destroy my financial sources. At the same time they wanted to dismantle my self confidence and self respect. I resisted the actions of previous government time to time, especially the agitation that organised by me for notifications of recruitments. I fought against the adulteration

Scan QR to hear and read this news in our Netidhatri

I took part in new voter enrolments

I have conducted classes for University Students. I have taken up various social service activities. When previous government reluctant to provide job opportunities to unemployed youth, I took streets criticizing the attitude of the government. At the same time I strived hard for strengthening the party. In this back ground I request the party high command to give me an opportunity as Chairman of Tirupathi Urban Development authority. I will work hard to strengthen Telugudesam party in future. Not only in Tirupathi but also in entire Andhra Pradesh I will sincerely work hard to develop the party. I will move forward the aspirations of Chandrababu Naidu and accepting the leadership of Lokesh and remain with party with utmost dedication. If party gives me an opportunity as TUDA Chairman, I will develop the city to become excellent among other large cities in India. Hence I request Chandrababu Naidu to consider my name for this post as he is giving preference to those worked hard for the sake of the party, because I one among those strived for the sake of Telugudesam.

నిఖార్సయిన వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మంగళవారం 02-07-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 77 రూ॥ 6.00

నిరుద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి..

7 లో

- కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ అల్టిమేటం

హైదరాబాద్, నేటిధాత్రి :
తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ హాస్పిటల్ వద్ద నిరుద్యోగ యువకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. నిరుద్యోగ

10 లో

పీయూష్ గోయల్‌ను స్వాగతం పలికిన సీఎం

మర్యాదపూర్వక భేటీలో పలు అంశాలు చర్చ

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదం

నివేదిక కోరిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, నేటిధాత్రి :
మణుగూరు–పినపాక మండలాల సరిహద్దున ఉన్న భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదంపై డిప్యూటీ సీఎం

10 లో

నల్లగొండ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

మంత్రి కోమిటిరెడ్డి

నల్లగొండ, నేటిధాత్రి :
నల్లగొండ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమిటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్ వద్ద మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కె ఓ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థా పన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సబ్ స్టేషన్ నిర్మాణంతో వోల్టేజీ సమస్యను అధిగ మించ వచ్చని తెలిపారు. రెండు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఇంజినీర్లను మంత్రి ఆదేశంచారు. నాణ్యమైన కేబుల్‌తో పాటు, ఫెన్సింగ్ వేయాలని, 24 గంటలు సెక్యూరిటీ గార్డెన్ ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ఇబ్బందులు లేకుండా మరో మూడు సబ్ స్టేషన్లు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులనుఆదేశించారు. నల్లగొండ పట్టణంలో తాగునీటి సమస్యను అధికమించేందుకు 10 ఎంఎడీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రూ.30 కోట్ల మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ చంద్రమోహన్, ఆర్డీవో రవి, తదితరులు ఉన్నారు.

భూవివాదం కలకలం

జనగామ కలెక్టరేట్‌లో ఆత్మహత్యకు యత్నం

జనగామ, నేటిధాత్రి : జనగామ కలెక్టరేట్లో ఓ మహిళా ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. ఇటీవలే భూ వివాదం నేపథ్యంలో ఓ రైతు పురుగుల మందు తాగి కలెక్టరేట్ భవనం పైకెక్కి బలవన్మరణానికి ప్రయత్నించాడు. ఆ సంఘటన మరవక ముందే తాజాగా జనగామ జిల్లా నర్మెట మండలానికి చెందిన దేవరపల్లి జ్యోతి తన వ్యవసాయ భూ సమస్య విషయమై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం అధికార వర్గాల్లో ఆందోళన కలిగిం చింది. భూ వివాదంలో జ్యోతి గత కొద్ది రోజులుగా అధికారుల చుట్టూ తిరిగినా, పట్టించుకోవడంలేదని మనస్థాపం చెంది సోమవారం కలెక్టరేట్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. గమనించిన పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. అయితే అప్పటికే ఇంటివద్ద నిద్ర మాత్రలు మింగి ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణికి జ్యోతి వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం జ్యోతిని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గవర్నర్ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్ భేటీ

- కేబినేట్ విస్తరణ, అసెంబ్లీ సమావేశాలపై ఊహాగానాలు
- నామినేటెడ్ ఎమ్మెల్సీలపైనై చర్చించి ఉంటారని టాక్

హైదరాబాద్, నేటిధాత్రి :
రాష్ట్ర కేబినెట్ ను విస్తరించొచ్చు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ సోమవారం కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సిఎం భేటీ అయ్యారు. రానున్న కొన్ని రోజుల్లో కేబినెట్ విస్తరణ ఉండనున్నదన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముఖ్యమంత్రి గతవారం ఢిల్లీకి వెళ్లి అక్కడ కాంగ్రెస్ ప్రధాన నాయకులతో కేబినెట్ విస్తరణ గురించి

10 లో

కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ విజృంభిస్తాం

- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే..
- ఎమ్మెల్యే సంజయ్‌కు కేటీఆర్ చురకలు
- మొగోడివి అయితే.. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు..
- రేవంత్‌కు కేటీఆర్ సవాల్
- రాజ్యాంగబద్ధంగా విలీనం అయ్యారు..
- మరి ఎవర్నీ పిచ్చి కుక్క మాదిరి కొట్టాలి..?
- రాహుల్ గాంధీ కూడా చాలా మాట్లాడారు..

జగిత్యాల, నేటిధాత్రి :
గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

జగిత్యాలకు పట్టిన శని పోయిందని ఈ నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నట్లు అనిపిస్తోంది. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చినప్పుడు మనషుల విలువ తెలుస్తది. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి నాయకులు కొట్టుకుపోరు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే. గడ్డపారల్లాంటి మీరు వెళ్లలేదు.. ఒక గడ్డిపోచ మాత్రమే కొట్టుకుపోయింది అని ఎమ్మెల్యే సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు.

కవితక్కతో సహా వేల మంది కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయిండు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే దొంగల్లో కలిసిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి పోయిండు. ఎమ్మెల్యే

10 లో

పదవులు ఎవరికి శాశ్వతం కాదు.. చేసిన పనులే గెలిపిస్తాయి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట, నేటిధాత్రి :
సర్పంచులు, ఎంపీటీసీల హయాంలోనే సాగు నీటి కల సాకారమైంది. చరిత్రలో నిలిచే ఎన్నో పనులు చేసిన ఘనత

10 లో

నీట్ పరీక్షను రద్దు చేయాల్సిందే

రాజ్‌భవన్‌ను ముట్టడించిన విద్యార్థి సంఘాలు

హైదరాబాద్, నేటిధాత్రి :
విద్యార్థి, యువజన సంఘాల నేతల రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని, ఎన్టీఏను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థి, యువజన ఐక్య కమిటీ ఆధ్వర్యంలో గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అపాయింట్‌మెంట్ ఇచ్చేందుకు గవర్నర్ నిరాకరించడంతో రాజ్‌భవన్ ముట్టడికి నేతలు బయలు దేరారు. పీపుల్స్ ప్లాజా నుంచి రాజభవన్ వరకు ర్యాలీగా బయలుదేరిన విద్యార్థి సంఘాల నేతలను ఐమ్యాక్స్ సర్కిల్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. వెంటనే వారిని గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌కు తరలించారు. రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ సహా ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, వీజేఎస్, ఏఐపీఎస్‌యూ, పీవైసీ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్, వైజేఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని రుజువైనా కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ పరీక్షలు రద్దు చేయకుండా మౌనంగా ఉండడం దుర్మార్గమని మండిపడ్డారు. గత 20 రోజుల నుంచి నీట్ విద్యార్థుల పక్షాన అన్ని సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా 70 వేలకు పైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాశారన్నారు. అపాయింట్‌మెంట్ అడిగినా కిషన్ రెడి స్పందించకపోవడంతో ఆయన ఇంటిని ముట్టడించామని తెలిపారు. స్టూడెంట్ మార్చ్ నిర్వహించామని.. సిగ్నిచర్ కాంపెయిన్ చేశామ నిన్న ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేశామని చెప్పారు. గవర్నర్‌కు నీట్ విద్యార్థుల పక్షాన రిప్రెసెంటేషన్ ఇవ్వడానికి అపాయింట్‌మెంట్ కోరితే ఇవ్వలేదని.. అందుకే రాజ్‌భవన్ ముట్టడికి బయలుదేరమని వెల్లడించారు. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద మహా దీక్ష చేస్తామని హెచ్చరించారు. అప్పటికీ స్పందించకపోతే నీట్ కౌన్సిలింగ్ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలకు బంద్ పిలుపునిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా ఎన్టీఏను, నీట్ పరీక్షలు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని బల్మూర్ వెంకట్ స్పష్టం చేశారు.

అమల్లోకి వచ్చిన కొత్త న్యాయవ్యవస్థ

రాజధాని ఢిల్లీలో తొలి కేసు నమోదు

న్యూఢిల్లీ, నేటిధాత్రి :
భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత కింద తొలి కేసు నమోదైంది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ పరిధిలోని ఓ వీధి వ్యాపారిపై కొత్త క్రిమినల్ కోడ్‌లోని సెక్షన్ 285 కింద పోలీసులు

10 లో

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం

- బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ తీవ్ర విమర్శలు
- శివుడి ఫోటో చూపిస్తూ.. శివుడి నుంచి ప్రేరణ పొందా
- దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరోణకు కృషి చేసింది
- నోట్ల రద్దు, జీఎస్టీతో దేశం అతలాకుతలం
- నీట్ పరీక్షలో అవతవకలపై ఎందుకు చర్చించరు
- అధికార బిజెపిని ఏకి పారేసిన విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ, నేటిధాత్రి :
లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగంపై రచ్చ రాజుకుంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా తన తొలి ప్రసంగంతోనే బీజేపీపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. శివుడి నుంచి తాను ప్రేరణ పొందానని , శివుడి ఫోటోను రాహుల్ గాంధీ లోక్‌సభలో చూపించారు. అయితే స్పీకర్ అభ్యంతరం తెలిపారు. శివుడి ఫోటోను చూపిస్తే తప్పవుతుందా..? అని రాహుల్ ప్రశ్నించారు. శివుడు శాంతికి ప్రతీక, హింసకు వ్యతిరేకమని.. బీజేపీ హిందువులకు వ్యతిరేకమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్. భగవాన్ శివుడి నుంచి తాను ప్రేరణ పొందినట్టు తెలిపారు. దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపేర్కొన్నారు. భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాదిమందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు. తానూ బాధితుడినేనని.. తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ.. అధికారంలో కంటే

10 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, పోస్టల్ డే కార్యక్రమాలు

రామడుగు, నేటిధాత్రి: డాక్టర్స్ డే, పోస్టల్ డే సందర్భంగా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు మాధురి, పోస్టుమాన్ పంజాల శేఖర్ లను లయన్స్ క్లబ్ గోపాలరావుపేట ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ రాపెల్లి శ్రీనివాస్, కోశాధికారి పాకాల మోహన్, మాజీ జోన్ చైర్మన్ లు కర్ర శ్యాంసుందర్ రెడ్డి, కొడిమ్యాల వెంకటరమణ, మాజీ అధ్యక్షులు చాడ దామోదర్ రెడ్డి, కోట్ల మల్లేశం, ముదుగంటి రాజిరెడ్డి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన కే వినోద్ రెడ్డి

వేములవాడ. నేటిధాత్రి:

రాజన్న ఆలయ ఈఓ గా బదిలీపై వచ్చిన కే వినోద్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ రాజన్న దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులచే వేదోక్త ఆశీర్వచనం పొందిన తర్వాత ఈఓ కార్యాలయంలో ఇంచార్జి ఈఓగా బాధ్యతలు చేపట్టినారు. వారి వెంట ఈ ఈ రాజేష్, డి ఈ లు రఘునందన్, ఏఈఓ లు హరికిషన్,ప్రతాప నవీన్, బ్రాహ్మణ గారి శ్రీనివాస్ ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, నటరాజ్ , నాగుల మహేష్, ప్రోటాకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈవో సిసి ఎడ్ల శివ సాయి, ఆలయ అధికారులు ఉన్నారు.



కోట్ల రూపాయల మార్కెట్ బిల్డింగ్
తాళం వేసి వదిలేసిన అధికారులు

వేములవాడ, నేటిధాత్రి:

వేములవాడ పట్టణం లో కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించుకున్న ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ భవనం వృథాగా మిగిలిపోయింది. భవనానికి తాళం వేసి వదిలేశారు అధికారులు. పట్టణంలోని చామకుంట ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ గత రెండు సంవత్సరాల క్రితం సిద్ధమైంది. రూ. 2.7 కోట్ల వ్యయంతో వేములవాడ మున్సిపల్ నిధుల ద్వారా సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మించారు. ఈ కూరగాయల మార్కెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనే చెప్పాలి. ఈ మార్కెట్ ను గతంలో మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబులు ప్రారంభించిన విషయం మనందరికీ తెలిసిందే. సూపర్ మార్కెట్ ను తలదన్నే విధంగా ఈ వెజిటేబుల్ మార్కెట్ కనువిందు చేస్తూ..అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. రైతులు,చిరు కూరగాయ వ్యాపారులు ఎండ,వాన,చలి తేడా లేకుండా దుమ్ములో ధూళితో ఇబ్బందులు పడుతున్నారు. వారి కోసం కోట్ల రూపాయల ప్రజా ధనం వెచ్చించి కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టారు. దీన్ని త్వరగా వినియోగంలోకి తేవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. చామకుంట కూరగాయల మార్కెట్ ద్వారా కూరగాయల క్రయవిక్రయాలు ఇక రోడ్లపై ఉండవని మున్సిపల్ అధికారులు గతంలో చెప్పారు ..అయితే.. ఆ మాటలు నీటిమట్టలయ్యాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మార్కెట్లో అన్ని రకాల సౌకర్యాలు,కూరగాయలు,ఫ్రూట్స్ స్టోర్ చేసుకునేందుకు వెసులుబాటు ఉందన్నారు. చక్కని వెంటిలేషన్, టాయిలెట్స్, పలు గదులు, ప్రతి స్టాల్ కు ఫ్యాన్, సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వెయిట్ మిషన్ ఛార్జింగ్ కోసం స్విచ్ బోర్డ్స్ అమర్చారు పట్టణంలోని రెండవ బైపాస్ ప్రాంతంలో మూల వాగుని అనుకొని, కోరుట్ల,చెక్కపల్లి బస్టాండ్స్ ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా కూరగాయల వ్యాపారులు,రైతులు, వినియోగదారులు క్రయవిక్రయాలు ఎండలకు, వాళ్లకు దుమ్ము ధూళికి ఇబ్బందులు ఎదుర్కొంట్టు అమ్మకాలు జరుపుతున్నారు. గతంలోను పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సమీపంలో గల మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన స్టాల్స్ నిరుపయోగంగానే ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. కోట్ల రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన ఆధునాతన వెజిటేబుల్ మార్కెట్ ను వినియోగంలోకి తేకుండా..మున్సిపల్ అధికారులు తాళం వేసి ఉంచడం శోచనీయం. త్వరగా వినియోగంలోకి తేవాలని రైతులు,స్థానిక ప్రజలు కోరుతున్నారు. పలు గ్రామాల నుంచి తీసుకొచ్చే రైతులకు, కూరగాయల వ్యాపారులకు ఎంతగానో ఈ సమీకృత కూరగాయల మార్కెట్ ఉపయోగపడనుందని ఆశ పడ్డారు. కానీ ఇప్పటికీ కూడా వినియోగంలోకి రాకపోవడం శోచనీయం. రోడ్లకు ఇరువైపులా కూరగాయలు అమ్ముతూ%ొ%రైతులు,కూరగాయల వ్యాపారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల,కూరగాయల చిరు వ్యాపారులు కోసం నిర్మించిన వెజిటేబుల్ మార్కెట్ ప్రారంభమైన కూడా వినియోగంలోకి రాకపోవడానికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పంధించి వెజిటేబుల్ మార్కెట్ భవనాన్ని వినియోగంలోకి తేవాలని రైతులు పట్టణ ప్రజలు కోరుతున్నారు

24ఏళ్ల తర్వాత విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

24 Years
Reunion

శేరిలింగంపల్లి, నేటిధాత్రి:

శేరిలింగంపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన 24 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ స్కూల్లో లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఉపాధ్యాయులను కలుసుకొని నాటి తీపి గుర్తులను పంచుకున్నారు. ఈ సందర్భంగా 2000 సంవత్సరంలో ఉపాధ్యాయులుగా పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారు చదువుకున్న తరగతి గదులకు వెళ్లి నాటి స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..24 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక చోట చేరడం అభినందనీయమని, అదేవిధంగా ఈ సన్మాన కార్యక్రమం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పూర్వ విద్యార్థులందరూ ముందు ముందు పలు సమాజ సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఈటి లక్ష్మీ టీచర్, గిరిజా టీచర్, వర్ణమాల టీచర్, వసంత టీచర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

నేడు జాతీయ అంబేద్కర్ మండల కమిటీ సమావేశం

మహాదేవపూర్, నేటిధాత్రి:

మంగళవారం రోజు జాతీయ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని సంఘం నాయకుడు రామయ్య లక్ష్మణ్ లు తెలిపారు. ఈ సమావేశానికి జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య రాష్ట్ర అధ్యక్షుడు మధు కేంద్ర కమిటీ కార్యదర్శి కొంకంటి లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేష్ కాంపల్లి సతీష్ ప్రధాన కార్యదర్శి సందీప్ రాష్ట్ర కార్యదర్శి లింగయ్య బాల రాజేశం, తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అలాగే దళిత ఉద్యమ సంఘాల నాయకులకు ప్రత్యేక ఆహ్వానం తెలపడం జరిగిందని, అలాగే మండల అంబేద్కర్ అభిమానులతో పాటు ఉద్యమ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు లక్ష్మణ్ రామయ్య కోరారు.

రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రైతుబంధు అమలు చెయ్యాలి

గణపురం నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో సోమవారం జరిగిన తాసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ ల్లో అర్హత కలిగిన ప్రతి రైతుకు రేషన్ కార్డును ముందుగానే అందించి రైతుబంధును అమలు చేయాలి అలాగే కౌలు రైతులను గుర్తించి ప్రతి కౌలు రైతు లకు రైతుబంధు అందించాలి బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రైతుబంధు అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి రత్నం రామకృష్ణ పాల్గొన్నారు

జిల్లా రజక సంఘం కమిటీ మైసమ్మ గుడి నిర్మాణానికి 50వేల విరాళం

భూపాలపల్లి, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో.. ప్రధాన రహదారి మీద ఉన్న దారి మైసమ్మ గుడి నిర్మాణం కొరకు గుడి కమిటీకి 50వేల నగదును రజక సంఘం ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘం కమిటీ నాయకులు మాట్లాడుతూ.. ప్రధాన రహదారి మీద ఉన్న గుడి నిర్మాణం కొరకు సంఘం తరఫున నగదును అందించామని ఇంకొక 50 వేల రూపాయలు కూడా అందిస్తామని తెలిపారు.. దీనికి సహకరించిన రజక సంఘం సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అర్బన్ అధ్యక్షులు వైనాల శోభన్ బాబు.. గుడి కమిటీ అధ్యక్షులు క్యాతరాజు సతీష్.. గోపరాజు రాజు, వై నాల కుమార్, చలకాని రమేష్, వావిళ్ళ సామి, ఉప్పుల సారయ్య, డాక్టర్ రమేష్, తిరుపతి, తోపాటు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు

పచ్చని పల్లెల్లో గిరిగిరి వ్యాపారుల దందా

- ◆ రోజువారి కూలీలు, చిరు వ్యాపారులు టార్గెట్

కరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. నేటిధాత్రి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని గిరి గిరి వడ్డీ వ్యాపారం మూడు పూలు ఆరు కాయల్లో జోరుగా సాగుతుంది 1000 రూపాయలు ఇస్తే వారం రోజుల్లో 200 కలిపి 1200 ఇవ్వాలి మధ్యతరగతి ప్రజలను దోపిడీ చేస్తున్నారు ఆదివాసి గ్రామాలే వారి టార్గెట్ మండలంలోని ప్రతి ఏట లక్షలు వడ్డీ వ్యాపారం జరుగుతుంది అని విమర్శలు వస్తున్నాయి సులభ వాయిదా పద్ధతిలో చెల్లించవచ్చు అంటూ ఆశ చూపుతో మండలంలో ఉన్న ఆదివాసి గ్రామాల్లో తిరుగుతూ డబ్బు ఆశ చూపి అధిక వడ్డీలకి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు మండలంలో కొందరు దీనిని వృత్తిగా చేసుకొని అప్పులు ఇస్తూ యధాచగా తమ దందాలను నిర్వహిస్తున్నారు తప్పనిసరి పరిస్థితిలో కొంతమంది రోజుకు పది రూపాయలు వడ్డీ కూడా చెల్లిస్తున్నారు రోజువారి కూలీలు చిరు వ్యాపారుల సైతం వదలను వడ్డీ వ్యాపారులు ఇప్పటికైనా ఉన్నత అధికారుల స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

అరక కాడెద్ల అద్దెతో జీవనోపాధి

- ▶▶ మనిషి వెళ్తే ఎకరాకు రూ 1500
- ▶▶ లేకుండా అయితే రూ.1000

వేములవాడ రూరల్ నేటిధాత్రి:

వేములవాడ రూరల్ మండలంలో వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు మొదలయ్యాయి దీంతో రైతులు భూమిని చదును చేసి ఇప్పటికే విత్తనాలు వేయగా మరికొందరు దుక్కులు దున్నుతూ విత్తడం కోసం సిద్ధం చేసుకునే పనుల్లో మునిగిపోయారు పంటల సాగులో యాంత్రికరణ పెరిగిన కొన్నిచోట్ల సాంప్రదాయ పద్ధతిలో విత్తనాలను నాగలి గుంటుకతోనే విత్తుతున్నారు దీంతో పశు పోషణ తగ్గిపోయి అరక కాడేడ్లకు గిరాకీ పెరిగింది గ్రామాల్లో అరక ఎడ్లను అద్దెకు ఇస్తున్నారు

అద్దెకు కాడెద్లు

ప్రస్తుతం మార్కెట్లో ఏ వస్తువైనా రెడీమేడ్ గా లభిస్తుంది వ్యవసాయంలో రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు యంత్రాలు కూడా మార్కెట్లో లభిస్తున్నాయి ఇప్పుడు అరకకు కోడెలు కూడా అద్దెకు లభిస్తున్నాయి ఆధునిక యంత్రాల రాకతో గ్రామాల్లో పశు పోషణ తగ్గిపోయింది గ్రామాల్లో ఎద్దుల పోషణకు అయ్యే ఖర్చు ప్రత్యేకంగా ఓ మనిషిని కేటాయించే పరిస్థితి లేక చాలామంది రైతులు కాడెద్లు ను సాకడం మానేశారు ప్రస్తుతం పెద్ద రైతుల వద్ద మాత్రమే ఎద్దులు కనిపిస్తున్నాయి అయితే కొంతకాలంగా దుక్కులు దున్నడం వ్యవసాయ భూములు చదును చేయడం మొదలైన పనులు అన్ని ట్రాక్టర్లు సహాయంతో చేస్తూ ముందుకు సాగుతున్నారు అన్నదాతలు జిల్లాలో చాలావరకు రైతులు ప్రధానంగా పత్తి పండిస్తారు ఈ విత్తనాలను విత్తడం వరసలు చేయడం పంటల్లో కలుపు తీయడానికి గుంటుక కొడుతుంటారు వీటి కోసం అరక ఎద్దుల అవసరం తప్పనిసరిగా మారింది గ్రామాల్లో ప్రస్తుతం వందల సంఖ్యలో ట్రాక్టర్లు ఉంటే పదుల సంఖ్యలో మాత్రమే కాడెద్లు ఉన్నాయి ఎద్దుల పోషణ భారంగా మారింది దీంతో చాలామంది కిరాయికి ఎద్దుల అరకను తీసుకొని వ్యవసాయం కొనసాగిస్తున్నారు దీంతో అరకు కాడేడ్లకు డిమాండ్ పెరిగింది కొందరు ఎద్దుల ఉన్న రైతులు వాటిని కిరాయికి ఇచ్చి వచ్చిన డబ్బుల ద్వారా వాటికి పోషణ ఖర్చులను వేల్లదీసుకుంటున్నారు

అరక కాడేడ్ల అద్దెతో జీవన ఉపాధి

గ్రామాల్లో కొందరు రైతులు రెండు మూడు జతల ఎడ్లు ఉన్న రైతులు వాటిని కిరాయికి ఇచ్చి జీవనం సాగిస్తున్నారు మరికొందరు తమకున్న కొద్దిపాటి వ్యవసాయాన్ని సాగు చేసుకుంటున్నారు మిగతా రోజుల్లో చిన్న సన్నకారు రైతులకి కిరాయికి ఇస్తూ వాటి పోషణ ఖర్చులు వెళ్లదీస్తున్నారు తనకున్న మూడు ఎకరాల్లో పత్తిని సాగు చేసి గ్రామంలో అరక సామాగ్రి తో పాటు ఎడ్లు మనిషి కిరాయికి వెళ్తే రోజుకు సుమారు రూ. 1500 వరకు కిరాయి లభిస్తుందని అంజయ్య అనే రైతు చెబుతున్నారు మనిషి లేకుండా అయితే రూ.1000 వరకు అద్దె చెల్లిస్తున్నారని తెలిపారు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది వానాకాలం పత్తి కంది యసంగి లో జొన్న పంటలను పండిస్తున్న రైతులు అద్దె కాడెద్లు అరక సామాగ్రి కూలీలతో కాలం వెల్లదిస్తున్నారు ఖర్చులు కూడా కలిసి వస్తున్నట్లు అన్నదాతలు చెబుతున్నారు ఆటు అద్దెకు ఇచ్చే రైతులకు ఆదాయంతో పాటు పోషణ ఖర్చులు మిగులుతున్నాయంటున్నారు

నేటిధాత్రి
వరంగల్
హన్మకొండ

కొమురవెల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ ఎల్. రాజు గౌడ్

కొమురవెల్లి, నేటిధాత్రి: కొమురవెల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు ఎల్. రాజు గౌడ్, చేపట్టారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ గారిని కలసి పూల మొక్కను అందజేశారు. మేడమ్ గారు అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

నేటి నుంచి కొత్త చట్టాలు అమల్లోకి



- ఇండియన్ పీనల్ కోడ్ (ఐ.పి.సి) స్థానంలో, "భారతీయ న్యాయ సంహిత". (బి.ఎన్.ఎస్)
- క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సి.ఆర్పి.సి) స్థానంలో, "భారతీయ నాగరిక్ సురక్ష సంహిత". (బి.ఎన్.ఎస్.ఎస్)
- ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో, భారతీయ సాక్ష్య అధినియమ్. (బి.ఎస్.ఏ)
- క్రిమినల్ చట్టాల్లో నూతన అధ్యయనం అనే చెప్పొచ్చు
- కొత్త నేర న్యాయ చట్టాల్లో జీరో ఎఫ్ఐఆర్ , ఈ-ఎఫ్ఐఆర్ కు చోటు
- నిందితులకు శిక్ష పడేలా చేయటంలో ఎలక్ట్రానిక్ సాంకేతిక ఆధారాలు కీలకమవుతాయి

హైదరాబాద్, నేటిధాత్రి:
భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయానికి బీజం పడింది. బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న చట్టాలు కనుమరుగు కానున్నాయి. నూతన క్రిమినల్ చట్టాల అమల్లోకి వచ్చిన నేపథ్యంలో నేరాల బారిన పడ్డ బాధితులు ఇకపై ఏ పోలీసు స్టేషన్ పరిధిలోనైనా ఫిర్యాదు చేసుకోవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితుల నుంచి ఫిర్యాదు అందితే 'జీరో ఎఫ్ ఐఆర్ ' నమోదు చేయాల్సిందే. బాధితులు ఇకపై ఏ పోలీస్ స్టేషన్‌లో నైనా ఫిర్యాదు చేయవచ్చు. జీరో ఎఫ్ఐఆర్ కచ్చితంగా పోలీసులు నమోదు చేయాల్సిందేనని క్రిమినల్ నూతన చట్టాలు చెబుతున్నాయి. నేరం జరిగిన ప్రాంతం తమది కాదంటూ తప్పించుకునే ప్రయత్నాలు ఇకపై కుదరవు. నేటి నుంచి నూతన భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్) అమలులోకి రానున్న నేపథ్యంలో ఏడేళ్లు, ఆపైన జైలు శిక్ష పడే కేసుల్లో ఫోరెన్సిక్ సిబ్బంది సైతం సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించాలి. కేసుల్లో నిందితులకు శిక్ష పడాలంటే అవే కీలకంగా మారనున్నాయి. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన చట్టాలతో నేరాల బారినపడ్డ బాధితులు ఇకపై ఏ పోలీసు స్టేషన్ పరిధిలోనైనా ఫిర్యాదు చేయొచ్చు. నేరం జరిగిన ప్రాంతం తమ పరిధి కాదంటూ ఎఫ్ఐఆర్ నమోదుకు పోలీసుస్టేషన్ సిబ్బంది నిరాకరించేందుకు వీల్లేదు. అత్యవసర, విపత్కర పరిస్థితుల్లో ఉన్న బాధితుల నుంచి ఫిర్యాదు అందితే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. దానిపై సత్వరమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలి. ఆ తర్వాతే ఆ నేరం ఏ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిందో అక్కడికి బదిలీ చేయాలి. అలాగే బాధితులు నేరుగా పోలీసు స్టేషన్ కు వెళ్లకుండానే పోలీసు అధికారిక వెబ్‌సైట్, అధికారిక యాప్ సహా ఇతర ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ పద్ధతుల్లోనూ ఫిర్యాదులు చేయొచ్చు. వాటిపై మూడు రోజుల్లోగా ఫిర్యాదుదారు సంతకం తీసుకుని, ప్రాథమిక విచారణ జరిపి కేసు నమోదు చేయాలి. ఇప్పటివరకూ అమల్లో ఉన్న క్రిమినల్ ప్రొసీజర్‌లో ఈ ప్రావిజెన్స్ లేవు. కేవలం కేంద్ర హోంశాఖ మార్గదర్శకాల మేరకు జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి రానున్న కొత్త నేర న్యాయ చట్టాల్లో ఈ మేరకు జీరో ఎఫ్ఐఆర్ , ఈ-ఎఫ్ఐఆర్ కు చోటు కల్పించారు. ఏడేళ్లు, అంతకంటే ఎక్కువ శిక్ష పడే అవకాశమున్న నేరాలకు సంబంధించి దర్యాప్తు అధికారులు నేర ఘటనా స్థలానికి ఫోరెన్సిక్ నిపుణులను తప్పనిసరిగా తీసుకెళ్లి వారితో ఆధారాలు సేకరణ చేపట్టాలి. నేర ఘటనాస్థలం, అక్కడున్న పరిస్థితులు, ఆధారాలన్నింటినీ ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలి. దీని కోసం ప్రతి పోలీసుస్టేషన్‌కు ట్యాబ్‌లు అందజేయనున్నారు. వాటిల్లో రికార్డు చేస్తే అవి నేరుగా ఈ-సాక్ష్య యాప్‌లోకి వెళ్తాయి. నిందితులకు శిక్ష పడేందుకు ఇవి ఉపయోగపడుతాయి అనే చెప్పొచ్చు.

కొత్త క్రిమినల్ చట్టాల యొక్క ముఖ్య లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి భారతీయ న్యాయ సంహిత" (బి.ఎన్.ఎస్) - 358 సెక్షన్లు

ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి) స్థానంలో.., భారతీయ న్యాయ సంహిత వచ్చింది. ఐపిసిలో 511 సెక్షన్లు ఉండగా, భారతీయ న్యాయ సంహితలో 358 సెక్షన్లే ఉన్నాయి. అందులోనూ కొత్తగా 20 నేరాలను చేర్చారు. తీవ్రమైన 33నేరాల్లో జైలు శిక్షను పెంచడంతో పాటు, 83నేరాలకు సంబంధించి జరిమానాను పెంచారు. మరో 23నేరాలకు తప్పనిసరిగా కనీస శిక్షను విధించారు. కొత్తగా ఆరు కేసుల్లో సమాజ సేవ శిక్షలు విధించారు. భిక్షాటన, మానవ అక్రమ రవాణాలను కఠిన నేరంగా పేర్కొన్నారు.

లైంగిక నేరాలకు సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటారు. పెళ్లి చేసుకునే ఉద్దేశం లేకుండా పెళ్లికి హామీ ఇచ్చి, మోసపూరిత లైంగిక సంపర్కంలో పాల్గొనే వారికి పదేళ్ల వరకు జైలు శిక్ష మరియు జరిమానాలు విధించబడతాయి. కొత్త చట్టం ప్రకారం ఏదైనా సమాచారం దాచిపెట్టడం ద్వారా ఉద్యోగం, పదోన్నతి లేదా వివాహానికి సంబంధించిన తప్పుడు వాగ్దానాలతో కూడిన మోసాన్ని కూడా పరిష్కరిస్తుంది. వ్యవస్థీకృత నేరం ఇప్పుడు సమగ్ర చట్టపరమైన పరిశీలనను ఎదుర్కొంటుంది. చట్టవిరుద్ధమైన కార్యకలాపాల యొక్క విస్తృత పరిధిని కవర్ చేస్తుంది. ఈ కార్యకలాపాలలో కిడ్నాప్, దోపిడీ, వాహనాల దొంగతనం, దోపిడీ, భూమిని లాక్కోవడం, కాంట్రాక్ట్ హత్యలు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలు మరియు వ్యక్తులు, మాదక ద్రవ్యాలు, ఆయుధాలు లేదా అక్రమ వస్తువులు లేదా సేవల అక్రమ రవాణా ఉన్నాయి. వ్యభిచారం లేదా విమోచన కోసం మానవ అక్రమ రవాణా, సంఘటిత క్రైమ్ సిండికేట్‌ల సభ్యులుగా లేదా అటువంటి సిండికేట్‌ల తరపున కచేరీలో వ్యవహరించే వ్యక్తులు లేదా సమూహాలు నిర్వహిస్తే, తీవ్రమైన జరిమానాలు ఎదుర్కొంటారు. ప్రత్యక్ష లేదా పరోక్ష భౌతిక లాభం కోసం హింస, బెదిరింపులు, బలవంతం లేదా ఇతర చట్టవిరుద్ధమైన మార్గాల ద్వారా అమలు చేయబడిన ఈ నేరాలకు కఠినమైన శిక్ష విధించబడుతుంది కొత్త చట్టం బిఎన్ఎస్ లో, జాతీయ భద్రతకు ముప్పు కలిగించే చర్యల కోసం, ప్రజల మధ్య భయాందోళనలు కలిగించే ఉద్దేశ్యంతో భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమాధికారం లేదా ఆర్థిక భద్రతకు ముప్పు కలిగించే ఏదైనా చర్యను తీవ్రవాద చర్యగా నిర్వచించింది. కొత్త చట్టం ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తుల సమూహం హత్యకు పాల్పడినప్పుడు, అటువంటి సమూహంలోని ప్రతి సభ్యుడు మరణశిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష విధించబడుతుంది. (పాత చట్టంలో మొదట ఉన్న ఏ1 ఏ2 లకు శిక్ష ఉండేది, ఇప్పుడు అందరికీ ఒకే రకమైన శిక్ష ఉంటుంది)

భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్) - 531 సెక్షన్లు

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సిఆర్పిసి స్థానంలో.., భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్) వచ్చింది. సిఆర్పిసి లో 484సెక్షన్లు ఉండగా, భారతీయ నాగరిక్ సురక్ష సంహితలో 531 సెక్షన్లు ఉన్నాయి. ఈ బిల్లులో మొత్తం 177 నిబంధనలను మార్చారు. 9 కొత్త సెక్షన్లతో పాటు, 39 కొత్త సబ్ సెక్షన్లు తీసుకొచ్చారు. మరో 14 సెక్షన్లను పూర్తిగా తీసేశారు. ఘోరమైన నేరాలకు పాల్పడిన వారి చేతులకు బేడీలు వేసే నిబంధనను కూడా ఇందులో చేర్చారు. 35 నేరాల్లో సత్వర న్యాయం అందించడానికి నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించారు.

అండర్ ట్రయల్ ఖైదీల కోసం ఒక ముఖ్యమైన నిబంధన, మొదటిసారి అనుమతించడం. నేరస్తులు వారి గరిష్ట శిక్షలో మూడింట ఒక వంతు శిక్ష అనుభవించిన తర్వాత బెయిల్ పొందవచ్చు. జీవిత ఖైదు లేదా బహుళ అభియోగాలతో కూడిన కేసులు తప్ప అండర్ ట్రయల్స్‌కు తప్పనిసరి బెయిల్‌కు అర్హత సాధించడం కష్టం అనే చెప్పొచ్చు.

ఫోరెన్సిక్ పరిశోధన ఇప్పుడు కనీసం ఏడేళ్ల జైలు శిక్ష విధించదగిన నేరాలకు తప్పనిసరి, ఫోరెన్సిక్ నిపుణులు నేర దృశ్యాల్లో సాక్ష్యాలను సేకరించి, నమోదు చేస్తారని నిర్ధారిస్తుంది. ఒక రాష్ట్రంలో ఫోరెన్సిక్స్ సదుపాయం లేకుంటే, మరొక రాష్ట్రంలో సదుపాయాన్ని ఉపయోగించాలి.

విధానాల కోసం కాలపట్టికలు:

బిల్లు వివిధ చట్టపరమైన విధానాలకు నిర్దిష్ట సమయపాలనలను నిర్దేశిస్తుంది. ముఖ్య నిబంధనలలో.. అత్యాచార బాధితులను పరీక్షించే వైద్య నిపుణులు ఏడు రోజుల్లోగా తమ నివేదికలను దర్యాప్తు అధికారికి సమర్పించాలి. వాదనలు పూర్తయిన 30 రోజుల లోపు తీర్పులను తప్పనిసరిగా అందించాలి. 60 రోజుల వరకు పొడిగించవచ్చు., బాధితులకు 90 రోజుల్లోగా దర్యాప్తు పురోగతిని తెలియజేయాలి.

భారతీయ సాక్ష్య అధినియమ్ (బిఎస్ఏ) - 170 సెక్షన్లు

ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో.., భారతీయ సాక్ష్య అధినయమ్ వచ్చింది. ఇందులో 170 సెక్షన్లు ఉన్నాయి. ఎవిడెన్స్ ఆక్ట్ తో పోలిస్తే, భారతీయ సాక్ష్య అధినియమ్ లో 24 నిబంధనలు పూర్తిగా మార్చారు. 6 సెక్షన్లను తొలగించి, 2 కొత్త సెక్షన్లు, 6సబ్ సెక్షన్లను చేర్చారు. ఇందులో నుంచి బ్రిటిష్ కాలం నాటి పదాలను తొలగించి, భాషను ఆధునీకరించారు.

భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టం స్థానంలో కీలకమైన అప్‌డేట్‌లను పరిచయం చేస్తుంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ సాక్ష్యాధారాలకు సంబంధించి, ఈ క్రింది ముఖ్యమైన నిబంధనలను కలిగి ఉంటుంది

సాక్ష్యం యొక్క నిర్వచనంలో ఎలక్ట్రానిక్ ఇచ్చిన సమాచారాన్ని చేర్చడం. ఎలక్ట్రానిక్ లేదా డిజిటల్ రికార్డ్‌లను పేపర్ రికార్డ్‌ల వలె చట్టపరమైన స్థితిని మంజూరు చేయడం.

ఆధునిక ప్రక్రియలకు అనుగుణంగా ద్వితీయ సాక్ష్యాల పరిధిని విస్తరించడం. కోర్టు అభ్యాసాల కోసం ఖచ్చితమైన మరియు ఏకరీతి నియమాలతో ఆమోదయోగ్యమైన వాస్తవాలపై పరిమితులను విధించడం.

కొత్త చట్టాల ఇతర ముఖ్యాంశాలు:

బాధితులు చట్టపరమైన ప్రక్రియలో వారి భాగస్వామ్యాన్ని నిర్ధారిస్తూ ఎఫ్ఐఆర్ యొక్క ఉచిత కాపీని అందుకుంటారు. వ్యక్తి అరెస్టయిన సందర్భంలో, అతని లేదా ఆమె పరిస్థితి గురించి, తనకు నచ్చిన వ్యక్తికి తెలియజేయడానికి హక్కు ఉంటుంది. ఇది అరెస్టు చేసిన వ్యక్తికి తక్షణ మద్దతు మరియు సహాయాన్ని నిర్ధారిస్తుంది. కొత్త చట్టాలు అన్ని ఆసుపత్రులలో మహిళలు, మరియు పిల్లలపై నేరాల బాధితులకు ఉచిత ప్రథమ చికిత్స లేదా వైద్య చికిత్సకు హామీ ఇస్తున్నాయి. ఈ నిబంధన అవసరమైన వైద్య సంరక్షణకు తక్షణ ప్రాప్యతను నిర్ధారిస్తుంది, సవాలు సమయాల్లో బాధితుల శ్రేయస్సు మరియు కోలుకోవడానికి ప్రాధాన్యతనిస్తుంది. సమన్లు ఇప్పుడు ఎలక్ట్రానిక్‌గా అందించబడతాయి, చట్టపరమైన ప్రక్రియలను వేగవంతం చేస్తాయి, వ్రాతపనిని తగ్గించవచ్చు మరియు పాల్గొన్న అన్ని పక్షాల మధ్య సమర్థవంతమైన కమ్యూనికేషన్‌ను నిర్ధారిస్తుంది. ఎఫ్ఐఆర్ కాపీలను స్వీకరించడానికి నిందితులు మరియు బాధితుడు ఇద్దరూ అర్హులు. పోలీసు నివేదిక, ఛార్జిషీట్, స్టేట్‌మెంట్‌లు, ఒప్పుకోలు మరియు ఇతర పత్రాలను 14 రోజులలోపు అందచేయాల్సి ఉంటుంది. కేసు విచారణలలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి కోర్టులు గరిష్టంగా రెండు వాయిదాలను మంజూరు చేస్తాయి. సాక్షుల భద్రత మరియు సహకారాన్ని నిర్ధారించడానికి సాక్షుల రక్షణ పథకాన్ని అమలు చేయాలని కొత్త చట్టాలు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాయి. చట్టపరమైన చర్యల యొక్క విశ్వసనీయత మరియు ప్రభావాన్ని పెంచడం. "లింగం" యొక్క నిర్వచనం ఇప్పుడు లింగమార్పిడి వ్యక్తులను కలిగి ఉంటుంది, చేరిక మరియు సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది. బాధితురాలికి మరింత రక్షణ కల్పించడానికి మరియు అత్యాచార నేరానికి సంబంధించిన దర్యాప్తులో పారదర్శకతను అమలు చేయడానికి, బాధితురాలి స్టేట్‌మెంట్‌ను పోలీసులు ఆడియో వీడియో ద్వారా రికార్డ్ చేయాలి. భవిష్యత్తులో ఆయా నేరాల్లో నిందితులకు శిక్ష పడేలా చేయటంలో ఈ సాంకేతిక ఆధారాలు కీలకమవుతాయి.



గంగరాజు కందికొండ
అడ్వకేట్, హై కోర్టు. హైదరాబాద్.

ఫోటో గ్రాఫర్ శ్రీధర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కమలా పూర్, నేటిధాత్రి:
కమలా పూర్ (హన్మకొండ) రోడ్ ప్రమాదంలో మృతి చెందిన కమలాపూర్ కు చెందిన ఫోటోగ్రాఫర్ పత్తిపాక శ్రీధర్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం కుటుంబ భరోసా స్కీమ్ ద్వారా 1లక్షా 70 వెయిల రూపాయుల చెక్కును మృతుని కుటుంబానికి సోమవారం అందచేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్సఅసోషియేషన్ క్యాషియర్ సత్యం, కమలాపూర్ మండల అద్యక్షులు విడపు ప్రతాప్ తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు దయాకర్, కనుకుంట్ల సతీష్, సిందె ఆనందరావు, దాసరి రమేష్, కొలిపాక రాజేందర్, నర్సింగారావు, కర్ణాకర్ మరియు జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్స్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ నియామకం

పరకాల, నేటిధాత్రి:
పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ,మండల కమిటీ ఆధ్వర్యంలో 2024 నూతన కాలేజీ కమిటీలు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో వేయడం జరిగింది. ఈ యొక్కకమిటీ నిర్వహణ కార్యక్రమానికి మడికొండ ప్రశాంత్ మండల అధ్యక్షులు,బొజ్జ హేమంత్ జిల్లా కమిటీ సభ్యులు,బొచ్చు ఈశ్వర్ పట్టణ అధ్యక్షులు కార్యక్రమానికి పాల్గొని కమిటీలను నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా యశ్వంత్,ఉపాధ్యక్షులుగా సౌమ్య, కార్యదర్శిగా రాజేష్, ఉప కార్యదర్శి శ్యామ్ లను కాలేజీ కమిటీ ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు మండల నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండల ఎంపీడీవో గా కుందారపు లక్ష్మీనారాయణ నూతనంగా బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా ఎంపీపీ పడిగల మానస రాజు పూల మొక్కను అందించి సాధారణంగా ఆహ్వానం పలికినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరణ సందర్భంగా మండలంలోని ప్రజలకు ప్రతి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేస్తూ తంగళ్ళపల్లి మండల ప్రజలకు బాధ్యతలు స్వీకరించినందున మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు

కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ డి శ్రీనివాస్ కు ఘన నివాళులు

- కాంగ్రెస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయింది

శాయంపేట, నేటిధాత్రి:
శాయంపేట మండలం కేంద్రంలో కూడలి వద్ద కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ కొమురయ్య కూడలి వద్ద శ్రీనివాస్ యొక్క చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ కొమురయ్య మాట్లాడుతూ డి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేస్తూ, మాజీ మంత్రిగా కాంగ్రెస్ పెద్దదిక్కుగా ఉండేవారని వారు లేని లోటు బాధాకరమని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి రాజు ఎస్సీ సెల్ మండల నాయకులు రాజేందర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రేణిగుంట్ల సదానందం,ధైనంప ల్లి రాజయ్య, రైతు నాయకుడు ప్రపంచ రెడ్డి, దానబోయిన ఐలుమల్లయ్య ,మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అల్లి శంకర్, బాసాని రాజేష్, సారయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దైనంపల్లి పోశాలు, రామస్వామి చిరంజీవి, ఎండి సాదిక్,ఐఎన్ టియుసి శాయంపేట మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే,పోస్టల్ డే వేడుకలు

LIONS CLUB
RAMAKRISHNAPUR

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే,పోస్టల్ డే లను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులను డివైసిఎంఓ ఉష ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. పోస్టల్ డే సందర్భంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ లోని సిబ్బందిని శాలువాలతో సన్మానించి వారికి పోస్టల్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల రాజేష్ కన్న,కార్యదర్శి పాకల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి ఆడెపు లక్ష్మణ్,జెడ్ సి మంద వేణుగోపాల్, వేముల వెంకటేశం, ఎముల దేవేందర్ రెడ్డి,మార్కెటింగ్ చైర్మన్ పరికిపండ్ల రాజు,గోక శ్రీనివాస్,శఠగోపం విశ్వనాథ్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక క్రిమినల్ న్యాయచట్టాలను ఉపసంహరించాలి

- ◆ ప్రజా తీర్పు నుంచి బిజెపి గుణపాఠం తీసుకోవాలి.
- ◆ ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా.

నర్సంపేట / వరంగల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి:
కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలను చట్టాలను ఉపసంహరించుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర నూతన న్యాయ చట్టాలను ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ కు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి సారథ్యంలోని యన్ డి ఎ కూటమి గత 17వ పార్లమెంటులో 303 సీట్లు కలిగి కూటమి 350 పైగా స్థానాలు ఉండి అనేక ప్రజావ్యతిరేక చట్టాలను, నిర్ణయాలు అమలు పూనుకున్నది అన్నారు. ముఖ్యంగా అత్యంత నిరంకుశ పద్ధతుల్లో జూలై 1 నుంచి అమలు చేయనున్న క్రిమినల్ లా చట్టాలు అందులో భాగమేనని, రాష్ట్రాల హక్కులను హరించే జమ్మూ కాశ్మీర్ స్వయంప్రతిపత్తికి చెందిన యాక్ట్ 370 రద్దు చేసి రాష్ట్రపతి పాలన పెట్టి రాష్ట్రాన్ని విభజించిందన్నారు. 2022 గిరిజనుల చట్టాలను సవరించే నూతన అటవి చట్టాలను తీసుకుని వచ్చిందని ఇలా తనకు తిరుగులేదని గతంలో సాగించిన మనువాద కార్పొరేట్ ఫాసిస్టు పాలనకు 18వ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం నేర్పారని ఆరోపించారు. ఈ క్రమంలో అధికారంలో రావటానికి కావాల్సిన సాధారణ మెజారిటీ 272 కన్న 240 స్థానాల్లో మాత్రమే బిజెపి గెలిచిందని, గతంలో కూటమి 350 పై స్థానాల నుంచి 293 స్థానాలకు తగ్గిందని ప్రజలు కొట్టిన దెబ్బకు బిజెపి మైనారిటీతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి యన్డిఏ కూటమి ప్రజా విశ్వాసం పూర్తిగా తగ్గిందనట్లు తేటతెల్లమైనందన్నారు. గత 17వ పార్లమెంటులో చేసిన ప్రజా వ్యతిరేక చట్టాలను, నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని యంసిపిఐ(యు) డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు తక్షణమే పూనుకోవాలని కోరారు. లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, కనకం సంధ్య, జిల్లా నాయకులు సుంచు జగదీశ్వర్, కందికొండ కుమారస్వామి, జన్ను రమేష్, అప్పనపురి నరసయ్య, మాలి ప్రభాకర్, బత్తిని కుమారస్వామి, మార్త నాగరాజు, పరిమళ గోవర్ధన్, రాజు, ఉడుత గణేష్ తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

MCPI(U)
MCPI(U)

తుడా చైర్మన్ ఇస్తే తిరుపతిని తీర్చిదిద్దుతా

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

"అనిమిని రవి నాయుడు"

తిరుపతిని గొప్పగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్మమంటున్న యువ నాయకుడు

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర తెలుగు యువత కార్యక్రమాల కో-ఆర్డినేటర్ "అనిమిని రవినాయకుడు" "నేటిధాత్రి ఎడిటర్" కట్టా రాఘవేంద్రరావుతో పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే....

తెలుగు దేశం పార్టీ అంటే నాప్రాణం
నేను అదరలేదు...బెదరలేదు
తెలుగు దేశం జెండా వీడలేదు
పోటరాంతో ముందుకు సాగిన వాడిని నేను

అభివృద్ధే నా లక్ష్యం

నిజం
గెలవా
నిజం గెలవాలి

జాబులు ఎక్కడ జగన్‌రెడ్డి ...?
ఆంధ్రప్రదేశ్ తెలుగు యువత

నిరుద్యోగి భృతి సమాధి చేసిన జగన్ రెడ్డి
235000 ఉద్యోగాలు బర్తీ చేస్తా అని చెప్పి
సమాధి చేసిన జగన్ రెడ్డి

అర్హులైన పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి

- గుత్తి కోయ ఆదివాసీలను ఎస్టీలుగా గుర్తించి సంక్షేమ చర్యలు చేపట్టాలి
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్

CPI(ML) ప్రజా పంథా

భద్రాచలం, నేటిధాత్రి:
జిల్లాలో పోడు సాగు చేసుకుంటున్న అర్హులైన పోడుదారులందరికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు పట్టాలు ఇవ్వాలని పోడు భూములకు. సాగునీరు సౌకర్యం కల్పించాలని గిరిజన ఇతర పేదలకు గుత్తి కోయ ఆదివాసులకు కూడా పట్టాలి ఇవ్వాలని వారిపై అటవీ అధికారులు అక్రమంగా పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గుత్తి కోయ ఆదివాసుల గ్రామాలకు రహదారి మంచినీరు కరెంటు బడి విద్య వైద్యం ఉపాధి కల్పించాలని వారి గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా వారిని.ఎస్టీలుగా గుర్తించి పై చదువులకు ఉద్యోగాలకు ఎన్నికల్లో పోటీ చేసే వెసులుబాటు కల్పించాలని. అన్ని ప్రభుత్వ సబ్సిడీ పథకాలు వారికి వర్తింప చేయాలని వారు అన్నారు సోమవారం 1.7. 2024.భద్రాద్రి కొత్త గూడెం భద్రాచలంలో పోడు సాగు దారులు బ్రిడ్జి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా ఐటిడిఏ కార్యాలయం వరకు ర్యాలీ జరిపి ధర్నా నిర్వహించారు సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకురాలు కల్పన అధ్యక్షతన జరిగింది. కెసిఆర్ నాయకత్వం లోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులందరికీ పట్టాలు ఇవ్వలేదని గిరిజన ఇతర పేదలను గుత్తి కోయ ఆదివాసి ఎడల వివక్షత చూపిందని విమర్శించారు ఒక్క ఆదివాసులకు మాత్రమే పట్టాలిస్తామని ప్రకటించి సుమారు లక్షమంది మూడు లక్షల ఎకరాలకు దరఖాస్తు చేసుకోగా 50వేల మందికి మాత్రమే ఒక లక్ష యాభై వేలు ఎకరాలకు పట్టాలిచ్చి చేతులు దులుపుకుందని నాయకులు విమర్శించారు. ఫలితంగా అటవీ అధికారులు సాగుదారులకు పట్టాలు లేవనే పేరుతో సాగుదారులను ట్రాక్టర్లు తో దున్న రాదని,విద్యుత్ బోర్లు వాడరాదని బెదిరిస్తున్నారు . గొత్తి కోయ ఆదివాసీల సాగును అడ్డుకుంటున్నారు బెదిరిస్తున్నారు ములకలపల్లి మండలంలోని రాసన్న గుట్ట గ్రామంలో జెసిబిలు తెచ్చి దాడి చేసి సాగు భూమిని జూన్ 7న లాక్కున్నారు గత సంవత్సరం ఇలాగే 70 ఎకరాలు బలవంతంగా గుంజుకున్నారని నాయకులు ఆరోపించారు ఇది దుర్మార్గమైన విషయం అన్నారు.ఇట్టి పరిస్థితుల్లో జిల్లాలో అర్హులైన వారందరికీ పోడు పట్టాలి ఇవ్వాలని అటవీ అధికారుల దాడులు బెదిరింపులు ఆపాలని నాయకులు డిమాండ్ చేశారు. గొత్తి కోయ ఆదివాసి అభివృద్ధికి. రాజ్యాంగబద్ధంగా అన్ని చర్యలు చేపట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నాయకులు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి ప్రభాకర్ ,నూప భాస్కర్ ,కంగాల కల్లయ్య పోతుగంట లక్ష్మణ్, తోడెం. దుర్గమ్మ. మాచర్ల సత్యం, మధుసూదన్ రెడ్డి, భద్రాచలం డివిజన్ నాయకులు సాయన్న చరణ్,మునిగిల శివ ప్రశాంత్, పాలం చుక్కయ్య, సుజాత, శాంతక్క మహేశ్వరి.తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే,పోస్టల్ డే వేడుకలు

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే,పోస్టల్ డే లను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులను డివైసిఎంఓ ఉష ఆధ్యర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. పోస్టల్ డే సందర్భంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ లోని సిబ్బందిని శాలువాలతో సన్మానించి వారికి పోస్టల్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల రాజేష్ కన్న, కార్యదర్శి పాకల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి ఆడెపు లక్ష్మణ్,జెడ్ సి మంద వేణుగోపాల్, వేముల వెంకటేశం, ఎముల దేవేందర్ రెడ్డి,మార్కెటింగ్ చైర్మన్ పరికిపండ్ల రాజు,గోక శ్రీనివాస్,శఠగోపం విశ్వనాథ్ పాల్గొన్నారు.

డాక్టర్ తెల్లం వెంకట్రావు ని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

భద్రాచలం, నేటిధాత్రి:
ఈరోజు భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ డే సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు తో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, రత్నం రజినికాంత్ , అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, చుక్క సుధాకర్,తాళ్ళ రవి కుమార్ , చేగొండి శ్రీనివాస్, చింతాడి రామకృష్ణ, కొప్పుల శ్రీను, ఒగ్గే రమణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, మాచినేని భాను, గాడి రాజేష్, హేమంత్ మహిళ నాయకురాలు జాస్తి గంగాభారతీ, ఎక్స్ ఎంపీటీసీ జ్యోతి, శారద, అనురాధ, రసూల్ బి తదితరులు పాల్గొన్నారు

దోమ కాటు ప్రమాదం అప్రమత్తంగా ఉండండి



కూకట్పల్లి, నేటిధాత్రి:
124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మచెరు వులో గుఱ్ఱపుడెక్క పెరిగి దోమల బెడద ఎక్కువగా ఉందని పరిసర ప్రాంతాల ప్రజ లు సమస్యను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కా ర్పొరేటర్ ఎంటమాలజీ సిబ్బందితో కలి సి ఆకు తొలగించే యంత్రం సహాయంతో గుఱ్ఱపుడెక్కను తొలగించడం జరిగిం ది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ దోమల నివారణలో భాగంగా ఎల్లమ్మ చెరువులో ఉన్న గుఱ్ఱపుడెక్క ను తొలగించడం జరుగు తుందన్నా రు.గుఱ్ఱపుడెక్కవల్ల దోమల వ్యాప్తి విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నా రన్నారు.గుఱ్ఱపుడెక్కను తొలగించి చెరువును శుభ్రం చేస్తే దోమల బెడద తగ్గుతుందని తెలిపారు. ప్రజలు కూడా తమవంతు బాధ్యత వహించి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవా లని అన్నారు.ప్రతి ఒక్కరూ కూడా ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు చెరువులో కానీ నాలా లో కానీ వేయొద్దని స్థానిక ప్రజలను కోరారు.చెత్తను వీధు ల్లోనూ కాలువలో ను కాకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటో లలో మాత్రమే వేయాలని సూచించారు.వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ మీ ఇంటి దగ్గరికి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలని అన్నారు. అదేవిధంగా ఇంటి పరిసరాల్లో ఎక్కువ రోజులు నీటి నిల్వలు లేకుండా చూసుకో వాలని చెప్పా రు.కార్యక్రమంలో సమ్మారెడ్డి,శివరాజ్ గౌడ్, బాలస్వామి, రాజుగౌడ్,ఎంటమాల జీ సూపర్వైజర్ డి.నరసింహులు,ఎంట మాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ నాదెండ్ల మనోహర్ కి శుభాకాంక్షలు తెలి పిన కేపి జనసేన పార్టీ నాయకులు

కూకట్పల్లి, నేటిధాత్రి:
సోమవారం రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కర్ రావు వారి 90 వ పుట్టినరోజు సంద ర్భంగా వారిని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్,అనంతరం ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర నూతన ఆహారం,పౌర సరఫరాలు,విని యోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి అయిన శ్రీ నాదెండ్ల మనోహర్ వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్,కొల్లా శంకర్,అడబాల షణ్ముఖ,విజయ్, కామేశ్వరరావు, పులగం సుబ్బు తదితరులు.

జులై 4న దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభ

తంగళ్ళపల్లి, నేటిధాత్రి:
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను ఈనెల నాలుగో తారీఖున 11 గంటలకు వాసవి కళ్యాణ మండపంలో జరుపబడును జిల్లా కేంద్రంలో జరిగే వర్ధంతి సభకు మండలంలో వారిదిగా అందరూ రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు వర్ధంతి సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రహితంగా పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అమరత్వం పొంది నాలుగు నాటికి 78వ సంవత్సరాలు అవుతున్నందున జిల్లా కేంద్రంలో సబ్బండ వర్గాల రాజకీయాలకు అతీతంగా దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని సన్మా హక కమిటీ నిర్ణయించడం జరిగిందని ఈ సందర్భంగా 78వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించాలని జిల్లా కేంద్రంలో కళ్యాణ మండపంలో సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా చైర్మన్ వర్ధంతి కమిటీ దొడ్డి కొమురయ్య ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మల్లేష్ యాదవ్ సిపిఐ రాష్ట్ర నాయకులు గుంటి వేణు మల్లేశం మండల యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు బండి దేవేందర్ యాదవ సంఘం అధ్యక్షులు మల్లేష్ కురుమ సంఘం అధ్యక్షులు కర్ణాకర్ యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి కురుమ సంఘం మండల ప్రచార కార్యదర్శి మహేష్ బొబ్బని మల్లేష్ యాదవ్ కురుమ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రారంభోత్సవం

తంగళ్ళపల్లి నేటిధాత్రి:
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో మండల పరిషత్ నిధులు ఎంపీటీసీ కోటా నుండి 4.60.000. రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎంపీపీ మానస రాజు ఎంపీటీసీ కోడి అంతయ్య భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తాటికొండ చందు ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో ఎస్సీ ఎస్టీ, విలేకరుల పిల్లలకి 50 శాతం రాయితీని ఇవ్వాలి

హన్మకొండ, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా పరిధిలోని ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న ఎస్సీ ఎస్టీ మరియు వివిధ దినపత్రికలో పనిచేస్తున్న విలేకరుల పిల్లలకు 50% రాయితీ అవకాశం కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కి సమస్యను తెలియపరచిన వెంటనే వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించి వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని ప్రైవేట్ కార్పొరేట్, స్కూళ్లలో ఎస్సీ ఎస్టీ, వివిధ దినపత్రికలో పనిచేస్తున్న విలేకర్ల పిల్లలకు రాయితీ అవకాశం కల్పించేందుకు జిల్లా శాఖ అధికారులను ఆదేశించారు. సమస్యపై స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేసిన ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శ బొట్ల నరేష్.

వనపర్తి లో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లపై ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్

వనపర్తి నేటిధాత్రి:
వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్లపై జర్నలిస్ట్ పోలిశెట్టి సురేష్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు . మంగళవారం నాడు అవుట్ పేషంట్ చిట్టి తీసుకొని రూము నెంబర్ 5 లోకి వెళ్లా ను నా ఆరోగ్యం గురించి నా సమస్యను వినకుండా నన్ను అవమానించి దురుసు గా ప్రవర్తించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లు సెక్యూరిటీని పిలిపించి బయటికి పంపడానికి ప్రయత్నించారు . ఈ విషయంపై చీఫ్ సెక్రటరీ హైదరాబాద్ ప్రిన్సిపల్ హెల్త్ డిపార్ట్ వారికి ఫిర్యాదు చేశాను. వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డాక్టర్లపై విచారణ చేసి ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ల దగ్గర ఫిర్యాదుల బోర్డు ఏర్పాటు చేయించి సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అనుసంధానం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు .డాక్టర్ల పై విచారణ చేసే బాధ్యత నిజాయితీ అధికారులకు అప్పగించాలని వారానికి ఒకసారి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కోరారు

దేశంలో యువత క్రికెట్ పైన ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు

కూకట్పల్లి, నేటిధాత్రి:
కూకట్ పల్లి బాలకృష్ణనగర్ సిజేఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏ ర్పాటు చేసిన వి1 స్పోర్ట్స్ మరియు కేఫ్ లను స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం వి1 స్పోర్ట్స్ యజమానులు దేవానంద్, వెంకటేష్ ఎమ్మెల్యే,కార్పొ రేటర్లకు శాలువా కప్పి సన్మానం చేశా రు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాధవ రం కృష్ణారావు మాట్లాడుతూ క్రికెట్లో భారత్ ప్రపంచ కప్పును గెలుచుకున్న తర్వాత యువకులందరూ హైదరా బాదులో ఘనంగా వేడ కలు చేసుకున్నా రన్నారు.ఆటలు ఆడడం ద్వారా ఒకవైపు ఆరోగ్యం మన వైపు క్రీడ లపై మక్కువ పెరుగుతుందని ఇలాంటి మంచి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేసిన దేవనం ద్,వెంకటేశ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్,డివిజన్ అధ్యక్షులు సంతోష్ అంబటి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

గొల్లపల్లి నేటిధాత్రి:
ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాలను గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం వస్తుంది. మహిళలు బోనాలు ఎత్తుకొని డీజే, డప్పు చెప్పులు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండ పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు సమర్పించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండి పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని పెద్దమ్మతల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల చార్టర్ అకౌంటెంట్ దినోత్సవం

భద్రాచలం, నేటిధాత్రి:
జాతీయ వైద్యుల మరియు చార్టర్ అకౌంటెంట్ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో లో స్థానిక రాఘవ నిలయం నందు రోటరీ క్లబ్ భద్రాచలం నూతన అధ్యక్షుడు దార బాలాజీ రావు అధ్యక్షతన ప్రోగ్రాం చైర్మన్ డా ముదిగొండ రామకృష్ణ సమక్షంలో డా.సోమయ్య, డా.అజిత్ రెడ్డి,డా.శివ రామకృష్ణ,,డా. నరసింహారెడ్డి,డా.విజయరావు మరియు చార్టర్ అకౌంటెంట్ పచ్చినీలం బాలకృష్ణ మహేంద్ర లకు ఘనంగా సన్మానం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో సెక్రటరీ విద్యాసాగర్,కోశాధికారి శ్రీనివాస్,ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, పాస్ట్ ప్రెసిడెంట్స్ పి.శ్రీ మహాలక్ష్మీ, యశోద రాంబాబు,బ్రహ్మా రెడ్డి,మిని కేశవరావు,సుధాకర్ రెడ్డి, జక్కం వేణు,నాగేశ్వరరావు, మధు వసంతరావు,రఫీ,సభ్యులు రాజశేఖర్, అజీమ్,చలపతి,శంకర్ రెడ్డి, పాషా,ప్రసన్నకుమార్, అర్షాద్,సీతారామ రెడ్డి,శేషకుమార్,భద్రం,రమేష్ తదితరులు పాల్గొన్నారు

పదవులు ఎవరికి శాశ్వతం కాదు..

చేసిన పనులే గెలిపిస్తాయి

అయిదవ పేజి తరువాయి

సిద్దిపేట, నేటిధాత్రి :
సర్పంచులు, ఎంపిటీసీల హయాంలోనే సాగు నీటి కల సాకారమైంది. చరిత్రలో నిలిచే ఎన్నో పనులు చేసిన ఘనత మీకే దక్కుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సోమవా రం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిషత్ చివరి సర్వ సభ్య సమావేశంలో పాల్గొని ఆయన మాట్లా డారు. పదవులు శాశ్వతం కాదు. ప్రజా సేవే ఎల్లప్పుడూ ఉంటుం దన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఐదు సంవత్సరాలుగా కష్టపడి ప్రజలకు సేవలందించారని ప్రశంసిం చారు.

సర్పంచులు, ఎంపిటీసీలు కలిసి చాలా గ్రామాల్లో సమన్వయంతో పని చేశారు. కాళేశ్వరం నీళ్లను రైతులకు రెండు పంటలకు అందించిన గొప్ప అవకాశం మీ హయాంలో మీకు దొరికిందన్నారు. ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటాం. కానీ, జీవన గతిని, పల్లెల ముఖ చిత్రాన్ని మార్చేది సాగు నీరు మాత్రమేనని చెప్పారు. అలాంటి సాగునీరు మీ ఈ అయిదేళ్ల కాలంలో రైతులకు అందడం మీ అదృష్టమని చెప్పారు. గ్రామాల్లో మన ఊరు %-% మన బడి కార్యక్రమంలో భాగంగా కొన్ని పాఠశాలలు బాగుచేసుకున్నాం. అదేవిధంగా సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ లు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు ఇలా అనేక అభివృద్ధి పనులు మీ హయాంలో చేసుకున్నామని తెలిపారు. పదవుల్లో ఉన్నపుడు ఎన్ని మంచి పనులు చేశామనేదే శాశ్వతంగా నిలిచిపోతుంది. కావున మీకు మళ్లీ ఇంకా మంచి అవకాశాలు రావాలని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలని ఆకాంక్షించారు. పదవులు ఎవరికీ శాశ్వతం కాదు, ఎవరైనా మాజీలు కావాల్సిందే. అధికారంలో ఉన్నా లేకపోయినా నా సహకారం ఎప్పుడికి మీకు ఉంటుందని భరోసానిచ్చారు.

గవర్నర్ రాధాకృష్ణన్‌తో

సీఎం రేవంత్ భేటీ

అయిదవ పేజి తరువాయి

హైదరాబాద్, నేటిధాత్రి :
రాష్ట్ర కేబినెట్ ను విస్తరించొచ్చు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ సోమవారం కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సిఎం భేటీ అయ్యారు. రానున్న కొన్ని రోజుల్లో కేబినెట్ విస్తరణ ఉండనున్నదన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముఖ్యమంత్రి గతవారం ఢిల్లీకి వెళ్లి అక్కడ కాంగ్రెస్ ప్రధాన నాయకులతో కేబినెట్ విస్తరణ గురించి చర్చించారని తెలిసింది. ఐదు నుంచి ఆరుగురు మంత్రులను కేబినెట్ లోకి తీసుకోవడం ఖరారయిందని తెలుస్తోంది. మంత్రి పదవులు వస్తాయని చాలా మంది గత ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్నారు.రేవంత్ రెడ్డి, ఆయన 11 మంది కేబినెట్ కొలీగులు 2023 డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్రానికి గరిష్ఠంగా 18 మంది మంత్రులు ఉండొచ్చు.

ఇదిలావుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నఅసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లుల గురించి గవర్నర్‌కు వివరించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా నామినేటెడ్ ఎంఎల్‌సిల అంశం కూడా చర్చకు వచ్చిందని తెలుస్తోంది. గత మార్చిలో తెలంగాణ హైకోర్టు గవర్నర్ కోటా కింద నామినేట్ అయిన ఎం.కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ నామినేషన్లను కొట్టేసింది. గవర్నర్ ఉత్తర్వును 2023 సెప్టెంబర్ 19న హైకోర్టు కొట్టేసింది. బిఆర్‌ఎస్ నాయకులు శ్రవన్ దాసోజు, కె. సత్యనారాయణ నామినేషన్లను తిరస్కరించింది. ఆ తర్వాత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, గవర్నర్ కోటా కింద వారి నామినేషన్లను తిరస్కరించారు. గవర్నర్ ఉత్తర్వులను సవాలు చేస్తూ బిఆర్‌ఎస్ నాయకులు హైకోర్టులో రిట్ పిటీషన్లను దాఖలు చేశారు. గవర్నర్ ఎంఎల్ సిలను నియమించేలా వారు అప్పీలు చేసుకున్నారు. ఈ క్రమంలో సిఎం భేటీలో ఈ అంశాలు కూడా చర్చించి ఉంటారని భావిస్తున్నారు. ప్రధానంగా కేబినేట్ భేటీ, అసెంబ్లీ సమావేశలు, నామినేటెడ్ ఎమ్మెల్సీల అంశాలను చర్చించి ఉంటారని అనుకుంటున్నారు.

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదం

అయిదవ పేజి తరువాయి

ఖమ్మం, నేటిధాత్రి :
మణుగూరు-పినపాక మండలాల సరిహద్దున ఉన్న భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మధిర క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో జెన్కో థర్మల్ డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. పిడుగుపాటు వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో వాటిల్లిన నష్టం వివరాలను అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్కకు బీటీపీఎస్ అధికారులు పలు విషయాలు వివరించారు. అగ్నిప్రమాదం వ్యాప్తి చెందకుండా కేవలం గంటలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అధికారులు తెలిపారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం నుంచ్గి ÷ర్ ఇంజిన్లు తెప్పించి మంటలను అదుపు చేసినట్లు వివరించారు. అగ్నిప్రమాదాన్ని తనిఖీ చేసేందుకు సోమవారం భోపాల్ నుంచి బీహెచ్ఈఎల్ బృందం రానున్నట్లు చెప్పారు. బీహెచ్ఈఎల్ నిపుణులు పరిశీలన అనంతరం నష్టానికి సంబంధించిన పూర్తి అంచనా వివరాలు రానున్నట్లు డిప్యూటీ సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ అగ్నిప్రమాదంపై సమగ్ర నివేదిక తయారు చేసి అందించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశించారు. పిడుగుపాటుతో బీటీపీఎస్ మొదటి యూనిట్‌కు చెందిన జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మంటలు వ్యాపించాయి. దీంతో ముందస్తుగా మొదటి, రెండో యూనిట్లను షట్‌డౌన్ చేశారు. ÷ర్ ఇంజిన్లతో మంటలు అదుపు చేయడం సాధ్యం కాకపోవటంతో పెద్దఎత్తున ఫోం కెమికల్ ఉపయోగించారు. బీటీపీఎస్ సిబ్బంది, కార్మికులు, అగ్నిమాపక సిబ్బంది గంటన్నరపాటు శ్రమించి మంటలు అదుపు చేశారు. ప్రమాద సమయంలో కార్మికులు, ఉద్యోగులు అక్కడ లేకపోవటంతో ప్రాణనష్టం తప్పింది. జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవటంతో కోట్ల రూపాయల్లో నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భోపాల్ బృందం పరిశీలన అనంతరం దీనిపై తుది నివేదిక రానుంది.

త్వరలో మంత్రివర్గ విస్తరణ..

సీతక్కకు హోంమంత్రి ఇచ్చే అవకాశం : మంత్రి దామోదర

హైదరాబాద్, నేటిధాత్రి :
త్వరలోనే తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆయన సోమవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురి మంత్రులశాఖలు సైతం మారే అవకాశాలున్నాయన్నారు. సీతక్కకు హోంమంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందన్నారు. రాజగోపాల్‌రెడ్డి, దానం నాగేందర్, నిజామాబాద్ నుంచి ఒకరికి మంత్రివర్గంలో స్థానం లభించే అవకాశం ఉందన్నారు. రాజకీయాలు పరిస్థితులను బట్టి మారుతుంటాయన్నారు. 2018 ఎన్నిలకు ముందు ప్యారాషూట్లకు టికెట్లు లేవని రాహుల్ గాంధీ చెప్పారని.. కానీ పరిస్థితుల దృష్ట్యా టికెట్ల కేటాయింపు జరిగిందన్నారు. త్వరలో వైద్యశాఖలో ప్రక్షాళన, సంస్కరణలు తీసుకువస్తామన్నారు. వైద్యశాఖలో రెండే విభాగాలు ఉండాలన్నారు. ఇందులో ఒకటి అడ్మినిస్ట్రేషన్, రెండు ఎడ్యుకేషన్ అన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో

మళ్లీ విజృంభిస్తాం

అయిదవ పేజి తరువాయి

జగిత్యాల, నేటిధాత్రి :
గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

జగిత్యాలకు పట్టిన శని పోయిందని ఈ నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నట్లు అనిపిస్తోంది. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చినప్పుడు మనషుల విలువ తెలుస్తది. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి నాయకులు కొట్టుకుపోరు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే. గడ్డిపారల్లాంటి మీరు వెళ్లలేదు.. ఒక గడ్డిపోచ మాత్రమే కొట్టుకుపోయింది అని ఎమ్మెల్యే సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు.

కవితక్కతో సహా వేల మంది కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయిండు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే దొంగల్లో కలిసిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి పోయిండు. ఎమ్మెల్యే బుద్ధి ఇవాళ తెలిసి వచ్చింది. అభివృద్ధి కోసం పోయినా అని సంజయ్ అన్నాడు. జగిత్యాల జిల్లా రద్దు చేస్తా.. మెడికల్, నర్సింగ్ కాలేజీ రద్దు చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నందుకు సంజయ్ కాంగ్రెస్‌లోకి వెళ్లిండా..? రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినందుకు రద్దు చేయమని పోయావా..? ఏ అభివృద్ధి ఆశించి పోయిండు సంజయ్. ఆయన పోయింది ఒక్కదాని కోసం.. ఇయ్యంకుడి బిల్లులు రావాలి.. ఆయన క్రషర్ ఆగొద్దని పోయిండు. సొంత అభివృద్ధి కోసం పోయిండు.. జగిత్యాల అభివృద్ధి కోసం పోలేదు.

పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న అధికార కాంగ్రెస్ పార్టీపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. నీవు మొగోడివి అయితే.. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రా%ొ% ఓట్లతోని కొట్టి ఆ ఆరుగురిని శాశ్వతంగా రాజకీయ సమాధి చేసే బాధ్యత తెలంగాణ సమాజం తీసుకుంటది అని కేటీఆర్ చెప్పారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

నిజంగా రోషం, దమ్ముంటే పదవికి రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నాం కదా అని కొందరు అంటున్నారు. మనకు వాళ్లకు తేడా ఏందో తెలవాలి. పార్టీ ఫిరాయింపులు చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఆయారాం.. గయారాం.. విషబీజానికి మొగ్గ తొడిగింది ఇందిరా గాంధీ. హర్యానాలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను గుంజుకున్నది.. ఇందిరా గాంధీ. అలా పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని కేటీఆర్ గుర్తు చేశారు.

రాజ్యాంగబద్ధంగా విలీనం అయ్యారు..

2004లో టీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకున్నారు. టీఆర్ఎస్ నుంచి 26 మంది గెలిస్తే.. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే ప్రయత్నం చేశారు. 2014లో కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారు. 2014 తర్వాత రేవంత్ రెడ్డి 50 లక్షలతో ఎమ్మెల్యేను కొనుగోలు చేస్తూ అడ్డంగా దొరికి జైలుకు పోయిండు. మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేశాడు రేవంత్ రెడ్డి. టీడీపీ, బీఎస్పీ నుంచి మూడింట రెండొంతుల మంది మన పార్టీలో విలీనం అయ్యారు రాజ్యాంగబద్ధంగా. మనం రాజ్యాంగాన్ని, చట్టాన్ని తుంగలో తొక్కలేదు. 2014లో టీడీపీ నుంచి 15 మంది గెలిస్తే 10 మంది, బీఎస్పీ నుంచి గెలిచిన ఇద్దరు కలిసి బీఆర్ఎస్‌లో విలీనం అయ్యారు. 2018లో కాంగ్రెస్ నుంచి 18 మంది గెలిస్తే.. 12 మంది చేరారు. రాజ్యాంగబద్దంగా మూడింట రెండొంతుల మంది చేరారు. ఒక్కొక్కరు వచ్చి కండువా కప్పుకోలేదు. ఆ పని కేసీఆర్ చేయలేదు అని కేటీఆర్ వివరించారు.

మరి ఎవర్నీ పిచ్చి కుక్క మాదిరి కొట్టాలి..?

పార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యేలను కుక్కల మాదిరి రాళ్లతో కొట్టి చంపాలని రేవంత్ రెడ్డి గతంలో మాట్లాడారు. మరి ఇప్పుడు ఎవరు పిచ్చికుక్క.. ఎవర్నీ రాళ్లతో కొట్టిచంపాలి. మీ చెమట, మీ రక్తం ధారపోసి గెలిపించాక పార్టీ ఫిరాయింపులు చేస్తే అలాంటి వారిని రాళ్లతో కొట్టిచంపమని రేవంత్ రెడ్డే చెప్పిండు. మరి ఎవర్నీ పిచ్చి కుక్క మాదిరి కొట్టాలి..? ఎవర్నీ రాళ్లతో కొట్టాల్సిన అవసరం లేదు కానీ.. రేవంత్ రెడ్డి నీవు మొగోడివి అయితే.. నీకు దమ్ముంటే తీసుకున్న ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రా.. ఓట్లతో కొట్టి ఆ ఆరుగురిని రాజకీయంగా శ్వాశతంగా సమాధి చేసే బాధ్యత తెలంగాణ సమాజం తీసుకుంటది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ కూడా చాలా మాట్లాడారు..

ఒక్క రేవంత్ రెడ్డే కాదు.. అందరూ మాట్లాడారు.. రాహుల్ గాంధీ కూడా చాలా మాట్లాడారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో ఫిరాయిస్తే ఆటోమేటిక్ డిస్ క్వాలిఫికేషన్ చేస్తా అని రాహుల్ తుక్కుగూడలో నరికిండు. మేనిఫెస్టోలో పెట్టుడు కాకుండా పాంచ్ న్యాయ్ అనే దాంట్లో కూడా పెట్టారు రాహుల్ గాంధీ. ఇక జీవన్ రెడ్డి కూడా ఆగమైండు.. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి మారొద్దని మేం మేనిఫెస్టోలో పెట్టామని జీవన్ రెడ్డి చెప్పిండు. ఇక ఇప్పుడు జగిత్యాల ప్రజలు నిర్ణయం తీసుకోవాలి. ఓట్లకు వస్తే ఉరికిచ్చి ఉరికిచ్చి కొట్టాలి.

తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా తిరిగి కేసీఆర్ నాయకత్వంలో విజృంభిస్తాం. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నోటికొచ్చిన హామీలు, మాటలు చెప్పారు. రుణమాఫీ లేదు. నాలుగు వేలు పెన్షన్లు లేవు. ఆడబిడ్డలందరికీ నెలకు రూ. 2500, క్వింటాల్‌కు రూ. 500 బోనస్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, మైనార్టీలకు 20 వేల కోట్లు ఖర్చు చేస్తానని 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిండు. కానీ ఒక్క హామీ కూడా నెరవేరలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు.

గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. నిజమైన గులాబీ దండు ఎక్కడికి పోదు.. తప్పకుండా తిరిగి కేసీఆర్ నాయకత్వంలో విజృంభిస్తాం. తాత్కాలికంగా రెండు ఎదురుదెబ్బలు తగిలాయి. రెండుసార్లు ఎవరి పొత్తు, మద్దతు అవసరం లేదకుండా 2014లో 63, 2018లో 88, 2023లో కూడా మూడో వంతు సీట్లు అంటే 39 స్థానాలు గెలిచాం. 14 సీట్లలో కేవలం స్వల్ప తేడాతో ఓడిపోయాం అని కేటీఆర్ తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు మోదీ మీదనే ఎన్నికలు జరిగాయి. దీంతో సమాజం నిట్టనిలువునా చీలిపోయింది. మోదీని వద్దనుకున్న వారు ఇండియా కూటమికి, కావాలనుకున్న వారికి ఎన్డీఏకు ఓటేశారు. ఏ కూటమిలోలేని వారికి కొంత ఇబ్బంది కలిగింది. కేరళలో సీపీఎం ఉంది. ఏ కూటమిలో లేదు.. స్వతంత్రంగా మనలాగా పోటీ చేసింది.. 20లో ఒకటి గెలిచింది. ఏపీలో జగన్ , తెలంగాణలో మనం ఓడిపోయాం. ఒడిశాలో నవీన్ పట్నాయక్ సీఎంగా ఉండి కొట్లాడితే ఒక సీటు వచ్చింది. యూపీలో బీఎస్పీకి ఒక్క సీటు కూడా రాలేదు. పంజాబ్‌లో అకాలీదళ్‌కు ఒక్క సీటు కూడా రాలేదు. ఈ దేశంలో ఎన్నో బలమైన పార్టీలు.. బీజేడీ, అకాలీదళ్, బీఎస్పీ, సీపీఎం, వైఎస్సార్‌సీపీతో పాటు మనకు ఎదురుదెబ్బ తగిలింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

అమల్లోకి వచ్చిన కొత్త న్యాయవ్యవస్థ

న్యూఢిల్లీ, నేటిధాత్రి : భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత కింద తొలి కేసు నమోదైంది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ పరిధిలోని ఓ వీధి వ్యాపారిపై కొత్త క్రిమినల్ కోడ్‌లోని సెక్షన్ 285 కింద పోలీసులు ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దేశ రాజధానిలో ఒక వీధి వ్యాపారి రోడ్డుపై వాటర్ బాటిళ్లు, గుట్కా, బీడీ, సిగరెట్లు అమ్మడాన్ని పెట్రోలింగ్ పోలీసులు గుర్తించారు. అతడి తాత్కాలిక దుకాణం ఎన్‌డీఆర్ఎస్ సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కింద ఉంది. దానివల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వీడియో తీసి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆ వీధి వ్యాపారిని బిహార్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఇంతకుముందు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు.

పీయూష్ గోయల్‌ను

స్వాగతం పలికిన సీఎం

అయిదవ పేజి తరువాయి

హైదరాబాద్, నేటిధాత్రి :
కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను సీఎం రేవంత్ తన నివాసానికి ఆహ్వానించారు. ఈక్రమంలో జూలై 1వ తేదీ సోమవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి వచ్చిన కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర ఐటీ శాఖమంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది.

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం

అయిదవ పేజి తరువాయి

న్యూఢిల్లీ, నేటిధాత్రి :
లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగంపై రచ్చ రాజుకుంది. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా తన తొలి ప్రసంగంతోనే బీజేపీపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. శివుడి నుంచి తాను ప్రేరణ పొందానని , శివుడి ఫోటోను రాహుల్ గాంధీ లోక్‌సభలో చూపించారు. అయితే స్పీకర్ అభ్యంతరం తెలిపారు. శివుడి ఫోటోను చూపిస్తే తప్పవుతుందా..? అని రాహుల్ ప్రశ్నించారు. శివుడు శాంతికి ప్రతీక, హింసకు వ్యతిరేకమని.. బీజేపీ హిందువులకు వ్యతిరేకమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్. భగవాన్ శివుడి నుంచి తాను ప్రేరణ పొందినట్టు తెలిపారు. దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాదిమందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు. తానూ బాధితుడినేనని.. తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ.. అధికారంలో కంటే ఇదే ఎక్కువ విలువైనదని, ఇందులో 'సత్యం' ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతుండగా ప్రధాని సహా భాజపా ఎంపీలు పదే పదే అభ్యంతరం తెలపడం గమనార్హం. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, భాజపాపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ.. సభలో కొన్ని ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని దుయ్యబట్టారు. అటు కేంద్ర మంత్రి అమిత్ షా సైతం విపక్ష నేత క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు కారకులైన వారికి.. అహింస గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అయితే.. తాను భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశానని.. ఆ పార్టీ, ఆర్ఎస్ఎస్‌లే మొత్తం హిందూ సమాజం కాదని రాహుల్ తెలిపారు. అన్ని మతాలు ధైర్యం, నిర్భయత, అహింస సందేశాలను చాటి చెబుతున్నాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగంలో నీట్, అగ్నివీర్‌ల ప్రస్తావన లేదు. ప్రొఫెషనల్ పరీక్ష అయిన 'నీట్'ను కమర్షియల్‌గా మార్చారు. గతంలో తీసుకొచ్చిన రైతు చట్టాల వల్ల 700 మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. వారికి సంతాపంగా సభలో మౌనం కూడా పాటించలేదు. భాజపా హయాంలో సంస్థలు నిర్వీర్యమయ్యాయి. దేవుడితో ప్రత్యక్షంగా మాట్లాడతానని స్వయంగా ప్రధాని చెప్పారు. భాజపా ప్రభుత్వం.. జమ్మూకశ్మీర్‌ను రెండు ముక్కలు చేసింది. అల్లర్లతో మణిపుర్ అట్టుడికి పోయినా.. ఇప్పటివరకు ప్రధాని వెళ్లలేదు. అక్కడ నా కళ్లముందే పిల్లలపై బుల్లెట్ల వర్షం కురిసింది. నోట్ల రద్దు వల్ల యువత ఉపాధి కోల్పోయింది. జీఎస్టీ వల్ల వ్యాపారులు, ప్రజలు అనేక బాధలు పడ్డారు. వీటి వల్ల దేశప్రజలకు కలిగిన లాభం ఏంటని విపక్షనేత రాహుల్ ప్రశ్నించారు. హిందుత్వ పేరుతో దేశ ప్రజలను బీజేపీ భయపెడుతోందని మండిపడ్డారు. ప్రధాని మోదీ మణిపూర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం జరుగుతుందన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తాను దేవుడితో నేరుగా మాట్లాడతానని మోదీ చెప్పారు.. నోట్ల రద్దు చేయాలని దేవుడే మోదీకి చెప్పి ఉంటారంటూ రాహుల్ పేర్కొన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను సర్వనాశనం చేశారని.. ఉద్యోగాలు లేక యువత అల్లాడుతోందన్నారు. అగ్నివీర్ పథకంపై తీవ్ర విమర్శలు చేశారు. అగ్నివీర్ జవాన్లు యుద్ధంలో చనిపోతే అమర జవాన్ హోదా లభించదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామన్నారు. ఈ సారి గుజరాత్ లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని.. రాసిపెట్టుకోండంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రైతులను పట్టించుకోలేదని.. 700 మంది చనిపోయారని తెలిపారు. అయోధ్యలో భూముల్ని లాక్కొని విమానాశ్రయం నిర్మించారంటూ ఆరోపించారు. అయోధ్య బీజేపీ సొత్తు కాదని,.. ఇదే అంశాన్ని ప్రజలు ఎన్నికల్లో ప్రూవ్ చేసారని అన్నారు.

అయోధ్యలో ప్రజల్ని మందిరం దగ్గరకు కూడా రానివ్వలేదని మండిపడ్డారు. అయోధ్య ఓపెనింగ్ కి కార్పొరేట్ పెద్దలను మాత్రమే ఆహ్వానించారని అన్నారు.అక్కడ అంబానీ, అదానీలు మాత్రమే ఉన్నారని అన్నారు. రామజన్మ భూమి బీజేపీకి మాత్రమే సొంతం కాదని ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. మోడీ వారణాసిలో బతికి బయటపడ్డారని అన్నారు. హిందూ సమాజం అంటే బీజేపీ, ఆర్ఎస్సెస్ మాత్రమే కాదని అన్నారు. హిందూ సమాజం అంటే ఒక్క మోడీనే కాదని, సభలో ఉన్నవారు, బయట ఉన్నవారంతా హిందువులే అని అన్నారు. కాగా.. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. తన మైక్‌ను ఎందుకు కట్ చేస్తున్నారని రాహుల్ ప్రశ్నించారు. రాహుల్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ , అమిత్‌షా మండిపడ్డారు. దేశ ప్రజలను ఎమ్జగ్గ÷న్సీ పేరుతో జైల్లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు అమిత్‌షా. సిక్కుల ఊచకోతను మర్చిపోయారా అని రాహుల్‌ను ప్రశ్నించారు. రాహుల్ తన వ్యాఖ్యలకు దేశ ప్రజలకు , హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు.

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీలు అభ్యంతరం తెలిపారు.. రాహుల్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ ఎంపీ దూబే స్పీకర్ ను కోరారు.

నిరుద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి..

అయిదవ పేజి తరువాయి

హైదరాబాద్, నేటిధాత్రి :
తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న నిరుద్యోగుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ హాస్పిటల్ వద్ద నిరుద్యోగ యువకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. నిరుద్యోగ హక్కుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్‌ను పరామర్శించేందుకు వెళితే నిరుద్యోగ యువకులపై లాఠీ ఛార్జ్ చేయడం ఏంటని మండిపడ్డారు. ప్రజాపాలనలో పరామర్శించటం, నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ఆక్షేపించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే నిరుద్యోగులను తరుముతూ పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారని ఆరోపించారు.

అటు నిరుద్యోగ యువకుల కోసం దీక్ష చేస్తున్న మోతీలాల్ పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి సహా పలువురు ప్రజా ప్రతినిధులకు కూడా పోలీసులు అడ్డుకున్నారు. మోతీలాల్‌ను కలవకుండా అడ్డుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న పార్టీ నాయకులందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగ యువకుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా వారికి సంఘీభావం తెలుపుతున్న యువకులు, ప్రతిపక్షాల నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వ దమననీతికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అప్రజాస్వామ్య చర్యలను మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. నిరుద్యోగులు, యువకులు డిమాండ్ చేస్తున్నట్లుగా ఉద్యోగ నోటిఫికేషన్‌లను వెంటనే జారీ చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రక్రియ ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నిరుద్యోగుల డిమాండ్లను పట్టించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

తెలుగు రాష్ట్రాల సమస్యలపై

చిత్తశుద్ధి చాటాలి

- తెలుగు రాష్ట్ర సమస్యలపై చిత్తశుద్ధి చాటాలి
- కేంద్రరాష్ట్రాల మధ్య మంత్రులు వారధిగా ఉండాలి
- చేయాల్సిన పనులపై సమాచారం సేకరించాలి

హైదరాబాద్, నేటిధాత్రి :

తెలంగాణకు రెండు, ఎపికి ఒక కేంద్రమంత్రి పదవి దక్కింది. బిజెపికి చెందిన ఈ ముగ్గురూ బాధ్యతగా మాట్లాడడంతో పాటు పనిచేయాల్సి ఉంది. అలాగే టిడిపి నుంచి మరో ఇద్దరు మంత్రులు ఉన్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఐదుగురు మంత్రులు ఉన్నారు. వీరంతా విభజిత ఎపికి ఎంతమేరకు కృషి చేస్తారన్నది ముఖ్యం. రాజకీయాలు, రాజకీయ విమర్శలు పక్కన పెట్టి ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. అలాగే తెలంగాణతో పాటు ఎపికి ఇచ్చిన హామీల విషయంలో బిజెపి అగ్రనాయకత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలి. విభజన హామీల్లో చాలా వరకు నెరవేరలేదు. అలాగే వాటిని నాన్చివేస్తూ మెల్లగా పక్కన పెడుతూ వచ్చారు. బిజెపిలో గతంతో పోలిస్తే బాగా పరివర్తన వచ్చింది. గతంలో నీతి,నిజాయితీలకు పెద్దపీట వేసేవారు. ఇప్పుడా అవకాశం ఇసుమంత కూడా నాయకత్వంలో లేదు. అధికారమే పరమావధి అన్న నీతిలో సిద్ధాంతాలను సృష్టించుకున్నారు. వాటిచుట్టే పరిభ్రమిస్తున్నారు. చేసింది చిన్న పనయినా అతిశయం జోడించి ఆహా...ఓహో అన్న రీతిలో సాగుతున్నారు. ఈ క్రమంలో చేసిందే చెప్పాలి. చెప్పిందే చేయాలి. ఏదైనా చేయకపోతే ఎందుకు చేయలేదో చెప్పాలి. నాయకత్వం తన సచ్ఛీలతను చాటుకోవాలి. నోట్లరద్దు,జిఎస్టీ, పెట్రో బాదుడు వల్ల కలుగుతున్న దుష్ఫలితాలను చర్చించాలి. చర్చకు అవకాశం ఇవ్వాలి. ప్రజాభీష్టం మేరకు నడుచు కోవాలి. అప్పుడే సమావేశాలకు ప్రాధాన్యం ఉంటుంది. ప్రజల్లో ఉన్న నిరసనలను, అసంతృప్తులను పక్కన పెట్టి అతిశయాలను ప్రచారం చేసుకోవడం.. సరికాదు. అలాగే నాటి ఎన్డీఎ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు ఇప్పుడు ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్నారు.

ఆయన కూడా విభజన సమస్యలతో పాటు అనేక సమస్యల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాల్సి ఉంది. ఇకపోతే రాజకీయ ఎజెండాతో బిజెపి కార్యక్రమాలు సాగుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసు కునే ప్రయత్నం చేయాలి. ప్రజల జీవనస్థితిగతులను పరిశీలించాలి. అలాకాకుండా పైన నిర్ణయాలు ప్రకటించి అమలు చేయడం ద్వారా ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో కూడా తెలుసుకోవాలి. కేవలం ఎదుటి పార్టీలను విమర్శించడమే రాజకీయం కాదు. ముఖ్యంగా తెలంగాణలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అదేపనిగా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారే తప్ప బిఆర్ఎస్ చేసిన తప్పులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పడం లేదు. ఇన్ని ఏళ్లలో బీజేపీ ఎన్నో ఉత్థాన పతనాలను చూసింది. అలాగే, బీజేపీ రాజకీయాలూ ఎంతో మారాయి. అప్పట్లో అయోధ్య, కాశీ, మధుర, కశ్మీర్‌లో 370 అధికరణ రద్దు ఎజెండాగా ఉన్నాయి. అయోధ్యలో ఆలయ నిర్మాణాన్ని మోదీ సాకారం చేశారు. కశ్మీర్‌లో అధికరణ 370ని రద్దు చేశారు. కాశీ, మధురలకు ప్రాధాన్యం లభించింది. ఇవే తాము సాధించిన విజయాలుగా ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ఇవి పరిష్కారం చేయడంతో పాటు ప్రజల సమస్యలను ఎజెండాగా తీసుకోవాలి. తెలంగాణతో పాటు ఎపికి ఎలాంటి ప్రాధాన్యం ఇచ్చారో చెప్పాలి. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలి.అందుకే బిజెపి నేతలు ఆత్మపరిశీలనకే ప్రాధాన్యం ఇవ్వాలి. యూపీఏ పదేళ్ల హయాంలో జరిగిన అవినీతి కుంభకోణాలు, ఆరోపణలు, జనాందోళనలు మోదీకి అనుకూలంగా మారాయి. 2014లో పార్టీ అధికారంలోకి వచ్చింది. 2019లో పార్టీని రెండోసారి అధికారంలోకి తీసుకొచ్చిన మోదీ.. ఇప్పుడు మూడోసారి ఎన్‌డిఎను అధికారంలోకి తీసుకుని రాగలిగారు. ఇప్పుడు ప్రజలు ఓ రకమైన హెచ్చరిక చేస్తూ అధికారం కట్టబెట్టారు. బీజేపీలోకి కొత్త రక్తం, కొత్త తరం వచ్చిందనడానికి ఈ మార్పులే ఉదాహరణ. ఈ క్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలపై సమీక్షలు చేయాలి. ప్రజల నుంచి సమచారాం తెప్పించుకోవాలి. రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య కేంద్రమంత్రులు వారధిగా నిలవాలి. అప్పుడే ప్రజలు కూడా నమ్ముతారు.

సత్వర న్యాయం..చట్టాల లక్ష్యం కావాలి !

డెస్క్, నేటిధాత్రి :

బాధితులకు న్యాయం చేయడంతో పాటు..సత్వర న్యాయం మన చట్టాల లక్ష్యం కావాలి. పాలకులు వారి అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్న చట్టాలను కూడా చర్చించాలి. చట్టం ఎవరికైనా ఒక్కటే అన్న భావన ప్రజల్లో రావాలి. రాజకీయ నాయకులు చట్టాల నుంచి తప్పించుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ఆ మేరకు చట్టాల అమలులో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఉదాహరణకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పుడు పనులకు సంబంధించి విచారణలు వేగవంత కావాలి. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను పూర్తిగా సంస్కరించి భారతదేశానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. ఐపిసి, సిఆర్‌పిసిల స్థానంలో కొత్తగా తీసుకుని వచ్చిన చట్టాలను స్వాగతించాల్సిందే. ఓ రకంగా చెప్పాలంటే భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యాయానికి తెరలేచింది. మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారత శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. జీరో ఎఫ్ఐఆర్, పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు, ఎస్సెమ్మెస్ లాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో సమన్ల జారీ లాంటి అత్యాధునిక పద్ధతులు కొత్త చట్టాలతో న్యాయవ్యవస్థలోకి వచ్చాయి.. వీటిని తేవడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, భారతీయుల కోసం భారతీయులు ఈ చట్టాలను రూపొందించారు. దీంతో ఇక వలస పాలన నాటి నేర న్యాయచట్టాలు శాశ్వతంగా కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాల ఆత్మ, శరీరం, స్ఫూర్తి అంతా భారతీయమేనని తెలిపారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. ఇందుకు అనుగుణంగా ఖచ్చితంగా పనిచేయాల్సి ఉంటుంది. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలను, ఉగ్రచర్యల ను కొత్త చట్టాల్లో స్పష్టంగా నిర్వచించారు. రాజద్రోహం అనే పదాన్ని తొలగించారు. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలను శిక్షార్హం చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. రద్దయిన ఐపీఎస్‌లో కొన్ని సెక్షన్లు సంక్లిష్టంగా ఉండేవి. ఏ నేరం ఏ సెక్షన్ కిందకు వస్తుందన్న విషయంలో కాస్త గందరగోళం ఉండేది. వాటిని ప్రస్తుతం సరళతరం చేశారు. భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ)లో 511 సెక్షన్లు ఉంటే భారతీయ న్యాయ సంహితలో ఆ సంఖ్యను 358కి కుదించారు. ఐపీసీలోని 6 నుంచి 52 సెక్షన్ల మధ్య ఉన్న పలు నిర్వచనాలను ఒక సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్లను ఇప్పటికే రద్దు చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు. ఇందుకు సంబంధించి చట్టాలను రూపొందించారు. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు మరింత పకడ్బందీగా జరగడానికి వీలుగా తీవ్రమైన నేరాల్లో సాక్ష్యాల సేకరణకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలాన్ని సందర్శించడాన్ని తప్పనిసరి చేశారు. దాదాపు 150 ఏళ్లుగా అమలులో ఉన్నచట్టాలకు పాతరేయడం ఓ మంచి పరిణామంగా చేయాలి. ఇందుకు అనుగుణంగా పోలీసులు, న్యాయస్థానాలను కూడ ఆసన్నద్ధం చేయాలి. ఇప్పటికే అనేక దశలుగా పోలీస్‌లకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు.

కంప్యూటర్ వ్యవస్థలో అవసరమైన మార్పులు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా దర్యాప్తు, న్యాయవిచారణ చేసేందుకు కొత్త చట్టాలు ఊతమిస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. 14 రోజుల్లోగా దర్యాప్తు చేపట్టి కేసును కొలిక్కి తేవాలన్న ప్రాథమిక లక్ష్యం ఇందులో కనిపిస్తోంది. మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి బాధితురాలి వాంగ్మూలా న్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. బాధితుల తోపాటు నిందితులు కూడా ఎఫ్ఐఆర్ నకళ్లను ఉచితంగా పొందే వీలుంటుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు, ఛార్జిషీటు, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొందవచ్చని కొత్త చట్టం పేర్కొంటోంది. ఇదే క్రమంలో కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారించడానికి, సకాలంలో న్యాయం అందేలా చేయడానికి, న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి. సాక్షుల భద్రతను వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకుని, సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పని సరిగా అమలు చేయాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్‌లు నమోదు చేయాల్సి ఉంటుంది. మహిళలు,దివ్యాంగులు,దీర్ఘకాల వ్యాధిగ్రస్తుల తో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు తాము నివాసం ఉన్న చోటే పోలీస్‌ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజ సేవచేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి. ఆర్థిక సంబంధ నేరాల్లో నిందితుల ఆస్తులు, నేరం ద్వారా సంక్రమించిన సొమ్ముతో వారు కొన్న స్థిర, చరాస్తులనూ జప్తు చేసే అధికారం పోలీస్‌లకు ఉంటుంది. సాక్షుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియో సాక్షాలన్నింటినీ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన డిజి లాకర్‌లో భద్ర పరుస్తారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టం (సీసీటీఎన్ఎస్) ద్వారా ఇప్పటికే దేశ వ్యాప్తంగా అన్నిపోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేసినందున , సాక్షాలను ఆన్‌లైన్ ద్వారా పంపుతారు. డిజి లాకర్‌ను ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం (ఐసీజేఎస్)కు అనుసంధానం చేస్తారు. పోలీస్‌లు, న్యాయవాదులు, న్యాయమూర్తులు అవసరమైనప్పుడు సాక్షాలను పరిశీలించుకోవచ్చు. దీని వల్ల ఆధారాలు మాయం చేయడం సాధ్యం కాదు. పాత చట్టాల కింద నమోదైన కొన్ని కేసులు నెలల తరబడి దర్యాప్తు, కొన్నేళ్ల పాటు విచారణ జరిగే అవకాశం ఉంది. దీంతో దర్యాప్తు అధికారులు పాత, కొత్త చట్టాలపై సమగ్ర అవగాహనతో ఉండాలి. రెండు రకాల కేసులు కలిపి దర్యాప్తు, న్యాయ విచారణ జరిపేటప్పుడు, సంక్లిష్టత ఎదురయ్యే అవకాశం రాకుండా చూడాలి.

చట్టాలను తెచ్చిన బిజెపి ప్రభుత్వం ఇవి సమగ్రంగా, పారదర్శకంగా అమలు చేసేలా కార్యాచరణ చేయాలి. క్షేత్రస్థాయిలో పోలీసులక శిఓణ ఇవ్వాలి. అందుకు తగ్గట్లుగా కోర్టులను సిద్ధం చేయాలి. ఆధునిక సాంకేతకి పరిజ్ఞానం అందచేయాలి. అన్ఇనంటిని మించి పటిష్టం చట్టాలను పక్కాగా అమలు చేసి, ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పగలగాలి. ఇందుకు పార్లమెంట్ కూడా జవాబుదారీ కావాలి.

Telangana Bhavan
తెలంగాణ భవనము
1, Ashoka Road, New Delhi
A.P. TOURISM BOOKING SERVICES

అత్యంత ప్రతిష్టాత్మకంగా

తెలంగాణ భవన్

- రాష్ట్ర అవసరాలతో పాటు..వాణిజ్య ప్రయోజనాలు
- ఆదాయంతో పాటు..వసతుల కల్పనకు పెద్దపీట
- పులువురు డెవలపర్స్‌తో చర్చిస్తున్నట్లు సమాచారం

హైదరాబాద్, నేటిధాత్రి :

ఎన్నికల హడావిడి ముగియడంతో ఇక పాలనపై సిఎం రేవంత్, ఆయన మంత్రులు దృష్టి సారించారు. ఇప్పటికే ఢిల్లీలో మాకం వేసి కేంద్రమంత్రులతో పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించారు. వరుసగా కేంద్రమంత్రులతో సంప్రదించారు. ఈ క్రమంలో రోడ్లు,తదితర పనులకు సంబంధించి స్పష్టమైన హామిని పొందారు. అలాగే ఢిల్లీలో తెలంగా భవన్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని సిఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు. ఢిల్లీలో కొత్తగా నిర్మించనున్న తెలంగాణ భవన్‌ను 'అన్ని వసతులతో అత్యంత ఆధునికంగా నిర్మించేందుకు కార్యాచరణ చేపట్టారు. ఈ విషయంలో రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటర్ రెడ్డి అధికారులతో వరుస సమీక్షలు చేపట్టారు. అవసరమైతే తెలంగాణ భవన్ నిర్మాణాన్ని పేరున్న కాంట్రాక్టరలకు అప్పగించే ఆలోచన కూడా చేస్తున్నట్లు తెలిసింది. ఢిల్లీలో బహుళ అంతస్థులతో నిర్మించనున్న తెలంగాణ భవన్‌లో వాణిజ్య కార్యకలాపాలను అనుమతించాలని ఆలోచిస్తున్నట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నిర్మాణం, నిర్వహణ బాధ్యతలను ఓ ప్రైవేటు డెవలపర్‌కు అప్పగించాలని భావిస్తున్నట్టు ఉన్నతస్థాయి వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర అవసరాలకు కావాల్సినన్ని గదులు రాష్ట్రానికి ఇచ్చి మిగిలినదాంట్లో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించుకునేలా అనుమతించాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇందులో భాగంగా స్టార్ హోటళ్లతో సంప్రదింపులు జరుపుతున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఇదే జరిగితే ఎంతో ప్రతిష్మాత్మకంగా తెలంగాణ భవన్ రూపుదిద్దుకోనుంది. ఇందులో తెలంగాణ నుంచి వెళ్లే సిఎం, మంత్రులు, అధికారులు, రాజకీయ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, తదితరులకు వసతి కల్పించేలా నిర్మాణాలు చేయాలని సంకల్పించారు. గతంలో ఉమ్మడి ఎపిలో ఎపి భవన్ ఇలాగే వసతులు కల్పించేది. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌ను ఏపీ, తెలంగాణల మధ్య గత మార్చిలో విభజించారు. మొత్తం 19.781 ఎకరాల విస్తీర్ణంలో ఏపీకి 11.536 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలు సమకూరాయి. ఈ మొత్తం ఆస్తి విలువ రూ.9,913.505 కోట్లుగా కేంద్ర హోంశాఖ ప్రకటించింది. తెలంగాణకు వచ్చిన వాటాకు వచ్చిన మూడెకరాల్లో శబరి బ్లాక్ ఉండగా, 5.245 ఎకరాల్లో పటౌడీ హౌస్ ఉంది. శబరి బ్లాక్ ఉన్న ప్రాంతంలో గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు విడివిడిగా బ్లాకులు నిర్మించాలని, మిగిలిన 5.245ఎకరాల్లో రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు, అధికారులు వెళ్లినప్పుడు ఉండేలా గదులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం ఇక్కడ బహుళ అంతస్థులు నిర్మించుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్అండ్‌బీ అధికారులు రెండు-మూడు నమూనాలను రూపొందించారు. 24 అంతస్థులతో తెలంగాణ టవర్‌ను నిర్మించనున్నట్టు ఇటీవలే రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంటకరెడ్డి ప్రకటించారు. అయితే ఈ భవనాల నిర్మాణానికి దాదాపు రూ. 500 కోట్లకుపైగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. నిధుల కొరత ఉన్నందున ప్రైవేట్ డెవలపర్స్‌కు నిర్మాణ పనులు అప్పగించి పూర్తి చేయించే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. రాష్ట్ర అవసరాలకు అనుఉగణంగా సూట్‌లను, గదులను నిర్మించడంతో పాటు, మెయింటెనెన్స్ కోసం కొంత స్థలంలో వాణిజ్య సముదాయం కూడా నిర్మించే ఆలోచన చేస్తున్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా దీని గురించి ఎక్కగా ఆలోచన చేయలేదు. స్థలాన్ని పంచుకోవాలన్న శ్రద్ధ కూడా పెట్టలేదు. సిఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతుల చేపట్టాక చకచకా దీనికి సంబంధించిన పంపకాలు పూర్తి చేయించారు. అయితే దీనిని ఒక అధ ునాతన సముదాయంగా నిర్మించేందుకు అవసరమైన విధంగా ఆలోచనలు చేస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

బైడెన్ నాయకత్వంపై

అనుమానాలు

మిషెల్ ఒబామా కోసం కొందరు పట్టు





వాషింగ్టన్, నేటిధాత్రి :

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా జో బైడెన్ స్థానంలో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా భార్య మిషెల్ ఒబామాను బరిలో నిలుపుతారనే ఊహాగానాలు వెలువడు తున్నాయి. బైడెన్‌కు వయసు మీదపడడం, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి చర్యల కారణంగా ఆయన స్థానంలో గట్టి నేతకోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల జరిగిన తొలి ప్రెసిడెన్షియల్ డిబేట్‌లో బైడెన్ పలుమార్లు తడబాటుగా మాట్లాడటంతో ఆ పార్టీలో ఆందోళన వ్యక్తమవుతోంది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో బైడెన్ తేలిపోయారనే విమర్శలు వస్తున్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని డెమోక్రాట్లు ఆందోళన చెందుతున్నారు. అధ్యక్ష రేసు నుంచి బైడెన్ తప్పుకోవా లనే డిమాండ్లు వస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మూడు నెలలు ముందు ఆగస్టులో జరిగే డెమోక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో ఆ పార్టీ అభ్యర్థిగా మిచెల్ ఒబామాను ప్రకటించే అవకాశాలు ఉన్నాయని డెమోక్రాట్లు అభిప్రాయపడుతున్నారు. 'తొలి డిబేట్‌లో బైడెన్ ఘోరంగా విఫలమయ్యారు. ఆయన తీరుతో దేశవ్యాప్తంగా డెమోక్రాట్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. డెమోక్రాటిక్ అభ్యర్థిగా బైడెన్‌ను తొలగించి మిచెల్ ఒబామాను బరిలో నిలపాలి. ఆగస్టులో జరిగే డెమోక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో ఈ మార్పు జరుగుతుంది' అని యూఎస్ సెనెటర్ టెడ్ క్రజ్ పేర్కొన్నారు. డెమోక్రాటిక్ అభ్యర్థిగా బైడెన్ ఉండబోరని రిపబ్లికన్ పార్టీకి చెందిన సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. డిబేట్‌లో బైడెన్ మాట్లాడిన తీరు చూసినవారంతా షాకయ్యారని వివేక్ రామస్వామి అభిప్రాయపడ్డారు. అయితే ఉపాధ్యక్షస్థానంలో ఉన్న కమలా హ్యారిస్ విషయంలోనూ కొందదరు ప్రస్తావిస్తున్నారు. అమెరికాకు బలమైన నేత కావాలన్న అభిప్రాయం ఇప్పుడు ప్రజల్లో కూడా వస్తోంది.

అమ్మ జన్మనిస్తే..డాక్టర్ పునర్జన్మ

ప్రాణదాతలు మన వైద్యులు

విజయవాడ, నేటిధాత్రి :

అమ్మ మనకి జన్మనిస్తే.. ఏవైనా ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి డాక్టర్స్ మనకి పునర్జన్మని ఇస్తారు. అలాంటి వైద్యులు మన జీవితాల్లో చాలా ముఖ్యం. ఏదైనా జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి పరుగెత్తుతాం, మరేదైనా ఆరోగ్య సమస్య అయినా ఆయన దగ్గరికే, యాక్సిడెంట్స్, ఏవైనా ప్రమా దాలు ఏ ఆరోగ్య సమస్యల నుంచైనా మనల్ని కాపాడతారు వైద్యులు. అందుకే వారికి సంఘం లో ఎక్కువ గౌరవం ఉంటుంది.కరోనా మహా మ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివి. తమ ప్రాణాలను లెక్కచేయకుండా మరీ పేషెంట్స్ ప్రాణాలను కాపాడారు వైద్యులు. సాధారణంగా ఓ రోగం తగ్గాలంటే మందులు అవసరం.. కానీ దాని నుంచి పూర్తిగా కోలుకోవాలంటే వైద్యుల సహకారం అవసరం.

వారిచ్చే ధైర్యంతోనే పేషెంట్స్ త్వరగా ఆరోగ్య సమస్యల నుంచి బయట పడతారు.చాలా మంది వైద్యులు ఎంతో చదివి కూడా మరెంతో జ్ఞానాన్ని సంపాదించి పేదవారికి వైద్యం చేసేవారు ఉన్నారు. ఉచితంగానే వైద్యం చేసి వారి ప్రాణాలను కాపాడతారు. ఇలాంటి వైద్యులంతా మానవ రూపంలోని దేవుళ్ళే. మహమ్మారి సమయంలో ఇలాంటి వైద్యులెందరో వేలాది ప్రాణాలను కాపాడారనే చెప్పొచ్చు. డాక్టర్స్ డే సందర్భంగా వారు మన ప్రాతఃస్మరణీయులు అనడంలో సందేహం లేదు.

ఇంకా ప్రజల వద్దే రూ.7,755 కోట్ల

విలువైన రూ.2వేల నోట్లు : ఆర్బీఐ

డెస్క్, నేటిధాత్రి :

చలామణి నుంచి దాదాపు 97.87 శాతం మేర రూ.2వేల నోట్లు తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోమవారం ప్రకటించింది. ఇంకా రూ.7,755 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని, అవి రావాల్సి ఉందని స్పష్టం చేసింది. 2023 మే 19న చలామణి నుంచి రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. నాడు చలామణిలో ఉన్న ఈ నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇదిలావుంటే నిరుడు అక్టోబర్ 7దాకా దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో రూ.2,000 నోట్ల మార్పిడి జరిగింది. ఆ తర్వాత నుంచి హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రమే ఈ మార్పిడికి వీలుంది.

అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీఐ శాఖల్లో రూ.2వేల నోట్లు మార్చుకోవచ్చు. కాగా, కేంద్ర ప్రభుత్వం నవంబర్ 2016లో రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు చలమాణిలో ఉన్న రూ. 1,000, రూ.500 నోట్లను రద్దు చేసి రూ.2వేల నోట్లను చలామణిలోకి తెచ్చింది.

కలుషిత నీరు తాగి..

సుమారు వంద మందికి అస్వస్థత

ముంబై, నేటిధాత్రి :

కలుషిత నీరు తాగి సుమారు వంద మంది గ్రామస్తులు అస్వస్థతకు గురయ్యారు. వారిని పలు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్య బృందాలు ఆ గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ముగావ్ తండా గ్రామంలోని బావి నుంచి సరఫరా అయిన కలుషిత నీరు తాగి సుమారు వంద మంది అనారోగ్యం పాలయ్యారు. 107 ఇళ్లు 440 మంది జనాభా ఉన్న ఆ గ్రామంలో జూన్ 26, 27న 93 మంది గ్రామస్తులు కడుపు నొప్పి, విరోచనాలతో బాధప డ్డారు. దీంతో 56 మందిని స్థానిక ఆరోగ్య కేంద్రంలో, మరో 37 మందిని పొరుగున ఉన్న మంజరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు.

కాగా, ముగావ్ తండా గ్రామానికి డాక్టర్ల బృందం చేరుకుని అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ఆ బావి నుంచి గ్రామానికి సరఫరా అయ్యే నీటి నమూనాలు సేకరించి పరీక్షించినట్లు చెప్పారు. బావిలోని నీరు కలుషితం కావడంతో దానిని మూసివేసినట్లు వెల్లడించారు. సమీపంలోని ఫిల్టర్ ప్లాంట్ నుంచి తాగు నీటిని గ్రామస్తులకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

ఎక్స్‌క్లూసివ్
నేటిధాత్రి
exclusive
తిరుపతి
तिरुपति
TIRUPATI

తుడా ఛైర్మన్ ఇస్తే తిరుపతిని తీర్చిదిద్దుతా

“అనిమిని రవి నాయుడు”

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

తిరుపతిని గొప్పగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్మమంటున్న యువ నాయకుడు

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర తెలుగు యువత కార్యక్రమాల కో-ఆర్డినేటర్ “అనిమిని రవినాయకుడు” “నేటిధాత్రి ఎడిటర్” కట్టా రాఘవేంద్రరావుతో పంచుకున్న విషయాలు ఆయన మాటల్లోనే....

- ఏపిలోనే తిరుపతి నెంబర్ వన్ చేస్తా.
- తిరుపతి పట్టణం సుందరీకరిస్తా.
- అంతర్జాతీయ నగరం సరసన నిలబెడతా!
- తెలుగు దేశం పార్టీ అంటే నాకు ప్రాణం.
- సీఎం. చంద్రబాబు నాయుడు రాజకీయ దైవం.
- మంత్రి లోకేష్ నాయకత్వం ఇష్టం.
- పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తా.
- లోకేష్ పాదయాత్రకు సమన్వయ కర్తగా పని చేశా.
- 150 మంది వాలంటీర్లతో పాదయాత్రను సమన్వయం చేశా.
- 18 నెలల పాటు లోకేష్ పాదయాత్రలో కొనసాగా.
- వైసిపి నిర్బంధాలను ఎదుర్కొన్నాను.
- 57 కేసులు నమోదు చేశారు.
- అడుగడుగునా అడ్డుకున్నారు.
- వైసిపి నేతలు భయపెట్టారు. బెదిరించారు.
- ఆర్థిక మూలాలు దెబ్బ తీశారు.
- అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారు.
- ఎన్ని రకాలుగా వేధించాలో అన్నీ చేశారు.
- నేను అదరలేదు...బెదరలేదు.
- తెలుగుదేశం జెండా వీడలేదు.
- ఎక్కడికీ పారిపోలేదు.
- తెగించి నిలబడ్డాను.
- పార్టీ కోసం ప్రాణాలు పణంగా పెట్టాను.

హైదరాబాద్,నేటిధాత్రి:

నాకు తెలుగుదేశం పార్టీ అంటే ప్రాణప్రదం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాకు రాజకీయ దైవం. మంత్రి లోకేష్ నాయకత్వం ఆదర్శం. ఆయనంటే ఎంతో ఇష్టం. గౌరవం. నా పార్టీకి, వారి నాయకత్వానికి జీవితాంతం సేవ చేయడమే నా కర్తవ్యం. బాద్యత. ఐదేళ్ల కాలం పాటు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నాను. పార్టీని నా వంతు శక్తి వంచన లేకుండా కాపాడడంలో కృషి చేశాను. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నుంచి కూడా ప్రశంసలు అందుకున్నారు. అందుకు ఎంతో సంతోషించాను. నాకు తిరుపతి అర్భన్ డెవలప్ మెంటు చైర్మన్ పదవి ఇస్తే తిరుపతిని అన్ని రంగాలలో అధ్భుతంగా తీర్చిదిద్దుతా...ఇది ఎంతో ఆత్మవిశ్వాసంతో, తిరుపతి మీద తనకున్న ప్రేమతో, అనుబంధంతో చెబుతున్నాను. తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ అవకాశం కల్పిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే తిరుపతిని ఒక అద్భుతమైన పట్టణంగా రూపొందిస్తా...ఏపిలోనే నెంబర్ నగరంగా తీర్చిదిద్దేందుకు అహర్నిషలు కృషి చేస్తా...తిరుపతి నగరాన్ని గొప్పగా తీర్చిదిద్దుతా..అత్యంత సుందరమైన నగరంగా సుందరీకరిస్తా...అంతర్జాతీయ నగరాల సరసన నిలబెడతా...ఆ నమ్మకం నాకుంది. ఐదేళ్ల వైసిపి నిర్భంధ పాలనలో ప్రాణాలకు తెగించి తెలుగుదేశం జెండాను రెపరెపలాడించిన నాయకుల్లో ముందు వరసులో వున్నాను. ఈ ఐదేళ్ల కాలంలో ఏనాడు నిర్భంధాలనైనా లెక్క చేయలేదు. ఎవరికీ భయపడింది లేదు. నాపై వైసిపి ప్రభుత్వం ఎన్ని కేసలు నమోదు చేసినా బెదిరిపోలేదు. అదిరిపోలేదు. అడుగడుగునా వైసిపి నేతలు చేసిన బెదిరింపులకు భయపడలేదు. నిత్యం వైసిపి నేతలు అదిరించినా పారిపోలేదు. వైసిసిని ధైర్యంగా ఎదిరించాను. వైసిసికి వ్యతిరేకంగా పోరాటాలు చేశాను. అనేక ఉద్యమాలు చేపట్టాను. యువత పక్షాన పోరాటం చేశారు. తెలుగుదేశం పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నాను. నాడు వైసిసి సృష్టించిన అడ్డంకులన్నీ ఛేధించుకుంటూ ఏపి మొత్తం పార్టీ బలోపేతం కోసం అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నాను. దాదాపు ఏపి మొత్తం అనేక ప్రాంతాల్లో కేసులు నమోదైనా సరే వైసిపి మీద పోరాటం ఆపలేదు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్ధితులను కూడా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొన్నాను. అలాంటి నేను పార్టీ అధికారంలోకి రావడంతో తిరుపతి అర్భన్ డెవలప్ మెంటు చైర్మన్ పదవి ఇస్తే చేపట్టాలని, తిరుపతిని గొప్ప నగరంగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తనపై నమ్మకం వుంచి ఆ పదవి ఇస్తారని ఆశిస్తున్నానంటున్న తిరుపతికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అనిమిని రవి నాయుడుతో నేటిధాత్రి ఎడిటర్ కట్టారాఘవేంద్రరావుతో పంచుకున్న ఆసక్తి కరమైన విషయాలు ఆయన మాటల్లోనే...

పార్టీని మళ్లీ నిలబెట్టాల తెలుగుదేశం శ్రేణులందరూ అనుకున్నట్లే నా వంతు కృషి చేశాను.

తెలుగుదేశం జెండా తెలుగునాట ఎరగరాలని తాపత్రయపడ్డాను. మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి, ఆయన స్వర్ణయుగ పాలన సాగాలని, నవ్యాంధ్ర రూపు దిద్దుకోవాలని కోరుకున్నాను. అందుకే లోకేష్ నాయకత్వం కోసం ముందడుగు వేశాను . అడుగడుగునా ఎదురౌతున్న అవాంతరాల దాటుకుంటూ వెళ్లాను. అనేక అవమానాలు భరించాను. వేధింపులు తట్టుకున్నాను. ఇటు అను నిత్యం ఐదేళ్లపాటు అనునిత్యం ఏదో ఒక రూపంలో పోరాటం చేశాను. అటు లోకేష్ పాదయాత్ర విజయవంతం కోసం నిర్విరామ కృషి చేశాను. ఐదేళ్లపాటు అష్టకష్టాలు ఎదురైనా ఓర్చుకున్నాను. గుండె నిబ్బరంతో తెలుగుదేశం జెండా రెపరెపలాడించడంలో ముందున్నాను. తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని బలంగా నమ్మిన వారిలో నేను ఒకడిని. పార్టీని నా కుటుంబంకంటే ఎక్కువగా ప్రేమించాను. భవిష్యత్తు తెలుగుదేశందే అని క్యాడర్‌లో ఆత్మవిశ్వాసం నింపాను. వారిలో ఆశలు చిగురింపజేశాను. క్యాడర్‌కు ధైర్యం నూరిపోశాను. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, అమరావతి రాజధానితో తెలుగు నేల పులకించి పోవాలని అకుంఠిత దీక్షతో పనిచేశాను. పార్టీ కోసం మూడు సంవత్సరాల పాటు కఠోరశ్రమ చేశాను. పార్టీ కోసం అహర్నిషలు పనిచేశాను. పద్దెనమిది నెలలు కుటుంబాన్ని కూడా చూడకుండా పార్టీకోసం పనిచేశాను. తెలుగుదేశం పార్టీ సైనికుడిగా కర్తవ్య దీక్షా దక్షతను నిర్వర్తించాను. తెలుగుదేశం పార్టీకి క్రియాశీలకంగా పనిచేస్తున్నాను. తెలుగుదేశం పార్టీకి చెందని విద్యార్ధి విభాగంలో మొదలైన విద్యార్ధి రాజకీయ ప్రస్ధానం తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నాను. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వాలెంటీర్ కోఆర్డినేటర్‌గా లోకేష్ మన్ననలు పొందాను. సుమారు 120 మంది కోఆర్డినేటర్లతో కలిసి లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు నా వంతు కృషి చేశాను.

కేవలం లోకేష్ పాదయాత్ర సమయంలోనే నా మీద వైపిపి ప్రభుత్వం 8 కేసులు నమోదు చేసింది.

గత ఐదేళ్ల కాలంలో సుమారు 57 కేసులు నమోదు చేశారు. అలిపిరి పోలీస్ స్టేషన్‌లో 11 కేసులున్నాయి. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో 9, తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో 4, తిరుచానూరులో 6, చంద్రగిరిలో 4, చిత్తూరులో 2,గూడూరులో 2, తూళ్లూరులో 2, తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో 7, విజయవాడ సిటీ సత్యనారాయణ పురంలో 1, పెద్దకాకానిలో 1, శ్రీకాకుళంలో 1, రేణిగుంటలో 2, గాజుల మాండ్యంలో 1, శ్రీకాళహస్తి టౌన్‌లో 2, పుంగనూరులో 1, వెంకటగిరిలో ఒకటి, నాయుడు పేటలో 1 ఇలా కేసులు ఎదుర్కొన్నాను. నారాలోకేష్ యువగళంలో భాగంగా నమోదైన కేసులు వివరాలు తిరుపతిలో మూడు పోలీస్‌స్టేషన్లలో కలిసి 3 కేసులు, నూజివీడులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, ఉ ంగటూరు నియోజకవర్గం నిడమర్రులో హత్యాయత్నం కేసు, భీమవరంలో 2 హత్యాయత్నం కేసులు, ఆదోనిలో ఒక కేసు నమోదు చేశారు. ఇలా నా మీద కేసులు నమోదు చేసి, ఇబ్బందులకు గురిచేశారు. నా ఆర్ధిక మూలాలు దెబ్బతీయాలని కుట్ర చేశారు. ఆ ఆత్మాభిమానం, ఆత్మవిశ్వాసం మీద దెబ్బ కొట్టాలని చూశారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశాను. గత ప్రభుత్వాన్ని అడుగడుగునా ఎదుర్కొన్నాను. ఉద్యోగ నోటీఫికేషన్ల కోసం నేను చేసిన పోరాటం సంచనలం సృష్టించింది. జగన్ కల్తీ మద్యం మీద అనేక పోరాటాలు చేశాను. ఏపిలో మత్తు, మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టాలని ఉద్యమాలను చేశాను. యువత మత్తుకు బానిసలు కావొద్దని అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టాను. అప్పటి ప్రభుత్వంపై విరుచుకుపడేవారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాననిచెప్పి జగన్ మోసం చేయడాన్ని ఎండగడుతూ అనేకసార్లు ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించాను. యువ ఓటర్లలో చైతన్యం నింపే కార్యక్రమాలు అనేకం చేపట్టాను.

ఓటు విలువ, కొత్తగా ఓటరు నమోదు వంటి అనేక కార్యక్రమాలలో విసృతంగా పాలుపంచుకున్నాను.

యూనివర్సిటీ విద్యార్ధులకు సదస్సులు నిర్వహించాను. సామాజిక సేవ కార్యాక్రమాలు అనేకం చేపట్టాను. .గత ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో డిగ్రీ పట్టాలతో పల్లిపొట్లాలు కట్టుకోవాలా? అంటూ అనేక నిరసన క్యార్యక్రమాలు చేపట్టాను. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ప్రజలకు మళ్లీ చేరువ కావడానికి కృషిచేశాను. అలాంటి నాకు తిరుపతి అర్భన్ డెవలప్ మెంట్ అధారిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, లోకేష్ నాయకత్వానికి తోడుగా నిలుస్తూ, భవిష్యత్తు తెలుగుదేశం పార్టీని కంచుకోటలా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తాను. భవిష్యత్తులో తిరుపతిలోనే కాదు, ఏపిలో తెలుగుదేశం పార్టీకి ఎదరు లేకుండా, మరింత పటిష్ట పర్చేందుకు దోహదపడతాను. తుడా చైర్మన్‌గా నాకు అవకాశం కల్పిస్తే ఏపిలోనే ది బెస్ట్ సిటీగా తిరుపతిని తీర్చిదిద్దేందుకు అహర్నిషలు కృషి చేస్తాను . పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు అని ప్రకటించిన సిఎం. చంద్రబాబు నాయుడు తనను పరిగణలోకి తీసుకోవాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999